جاليات

## تربية الأبناء - تلغو

# సంతాన శిక్షణ




شعبة توعية الجاليات بالزلفي

هاتف: ٠٦ ٤٢٣٤٤٦٦ - فاكس: ٠٦ ٤٢٣٤٤٧٧ - ص.ب: ١٨٢



178

# تربية الأبناء

## ترجمه للغة التلغو

## شعبة توعية الجاليات في الزلفي

الطبعة الأولى: 1432/07

ح شعبة توعية الجاليات بالزلفي

فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر

شعبة توعية الجاليات بالزلفي

تربية الأبناء - الزلفي، 1429هـ

ص ؛ 12×17 سم

ردمك:3-08-13-80-603-978

(النص باللغة التلغو)

1- التربية الإسلامية 2- الأباء والأبناء أ- العنوان

ديوي 377.1 1429/5997

رقم الايداع: 1429/5997

ردمك: 3-08-13-80-603-978

الصف والإخراج : **شعبة توعية الجاليات بالزلفي**

# من معالم المنهج النبوي

## في تربية الأبناء

సంతాన శిక్షణకై

# ప్రవక్త పద్ధతిలోని

## సూచనలు

**అల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్, వస్సలాతు వస్సలాము అలా ఖుద్వతిస్సాలికీన్, వఅలా ఆలిహీ వసహబిహీ అజ్మఈన్, అమ్మాబఅ్ ద్:**

ఇది ఓ శిక్షణ పుస్తకం. ఇది మన సమాజములోని పిల్లల శిక్షణ స్థాయిని పెంచుటకు దోహదపడుతుంది. అందుకు ఈ[1] తొలి చిరు పుస్తకంలో "**సంతాన శిక్షణకై ప్రవక్త పద్ధతిలోని సూచనలు**" అనే శీర్షికను పొందుపరుచుటయే సహజం. ఎందుకనగా:

1. పిల్లల మరియు టీనేజరుల శిక్షణలో ప్రవక్త ﷺ కంటే ఉత్తమ పద్ధతి అవలంబించిన వారు సర్వమానవాళిలో ఎవ్వరూ లేరు.

2. మనం మన జీవిత సర్వ వ్యవహారాల్లో ప్రవక్త ﷺ ను అనుసరించాలని అల్లాహ్ ఆదేశం ఉంది. వాటిలో పిల్లల, టీనేజరుల (యుక్తవయస్కుల) శిక్షణ అతిముఖ్యమైనది. అల్లాహ్ ఆదేశం:

﴿لَقَدْ كَانَ لَكُمْ فِي رَسُولِ اللهِ أُسْوَةٌ حَسَنَةٌ لِمَنْ كَانَ يَرْجُو اللهَ وَالْيَوْمَ الآخِرَ﴾ [الأحزاب:٢١]

**"నిశ్చయంగా అల్లాహ్ యొక్క ప్రవక్తలో మీకు ఒక మంచి ఆదర్శం ఉంది; అల్లాహ్ పై, అంతిమ దినంపై నమ్మకం కలిగి ఉన్నవారికి".** (అహ్ జాబ్ 33: 21).

3. మనలో అనేక మంది తమ సంతాన శిక్షణ విషయంలో ప్రవక్త పద్ధతికి చాలా దూరంగా ఉన్నారు.

---

[1] మూడు చిరు పుస్తకాలను కలిపి ఒక పుస్తకంగా ముద్రించబడుతుంది. అయితే వాటిలో ఈ చిరుపుస్తకం మొదటిది.

4. మనలో అనేక మంది -ప్రత్యేకంగా కొన్ని విషయాల్లో ప్రత్యేకత కలిగి ఉన్నవారు- పాశ్చాత్యుల సిద్ధాంతాలను, విధానాలను ఆశ్చర్యకంగా, ఆదర్శవంతమైనవిగా భావిస్తున్నారు. అయితే ఆ సిద్ధాంతాల్లో, విధానాల్లో అనేక విషయాల మూలం మన ప్రవక్త పద్ధతిలో ఉన్న విషయం వారికి తెలియదు.

# 1. విశ్వాసం పట్ల శ్రద్ధ

ఇది ప్రతి ముస్లిం శిక్షకునిపై ఉన్న తొలి బాధ్యత. అల్లాహ్ ఈ ఉద్దేశ్యంతోనే సృష్టిని సృష్టించాడు. అల్లాహ్ ఆదేశం చదవండి:

﴿ وَمَا خَلَقْتُ الْجِنَّ وَالإِنْسَ إِلَّا لِيَعْبُدُونِ ﴾ [الذاريات:٥٦]

**"నేను జిన్నాతులను మరియు మానవులను నన్ను ఆరాధించుటకే పుట్టించాను".** (జారియాత్ 52: 56).

ఈ ఉద్దేశ్యం నెరవేరుటకే ప్రవక్తలు పంపబడ్డారు.

﴿ وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَسُولًا أَنِ اعْبُدُوا اللهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ ﴾ [النحل:٣٦]

**"మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను ప్రభవింపజేశాము. అతని ద్వారా అందరికీ ఇలా హెచ్చరిక చేశాము: 'అల్లాహ్ ను ఆరాధించండి. మిథ్యా దైవాల ఆరాధనకు దూరంగా ఉండండి".** (నహ్ల్ 16: 36).

పిల్లల మరియు టీనేజరుల హృదయాలు ఏ భాగస్వామి లేని ఏకైక అల్లాహ్ పట్ల అంకితం అయి ఉండాలని ప్రవక్త ﷺ చాలా కాంక్షించేవారు. చిన్నారి అయిన ఇబ్ను అబ్బాస్ رضي الله عنه కు ప్రవక్త ﷺ

చేసిన ఉపదేశంలో ఈ విషయం స్పష్టంగా తెలుస్తుతుంది.

(احْفَظِ اللهَ يَحْفَظْكَ ، احْفَظِ اللهَ تَجِدْهُ تُجَاهَكَ ، إِذَا سَأَلْتَ فَاسْأَلِ اللهَ ، وَإِذَا اسْتَعَنْتَ فَاسْتَعِنْ بِاللهِ ،[تَعَرَّفْ إِلَيهِ فِي الرَّخَاءِ يَعْرِفُكَ فِي الشِّدَّةِ] وَاعْلَمْ أَنَّ الْأُمَّةَ لَوْ اجْتَمَعَتْ عَلَى أَنْ يَنْفَعُوكَ بِشَيْءٍ لَمْ يَنْفَعُوكَ إِلَّا بِشَيْءٍ قَدْ كَتَبَهُ اللهُ لَكَ ، وَلَوْ اجْتَمَعُوا عَلَى أَنْ يَضُرُّوكَ بِشَيْءٍ لَمْ يَضُرُّوكَ إِلَّا بِشَيْءٍ قَدْ كَتَبَهُ اللهُ عَلَيْكَ ، رُفِعَتِ الْأَقْلَامُ وَجَفَّتِ الصُّحُفُ ، [وَأَنَّ النَّصْرَ مَعَ الصَّبْرِ وَأَنَّ الْفَرَجَ مَعَ الْكَرْبِ ].

**"నీవు అల్లాహ్ (దర్మం)ను కాపాడు అల్లాహ్ నిన్ను కాపాడతాడు. నీవు అల్లాహ్ (ధర్మం)ను కాపాడు నీవు అల్లాహ్‌ను నీ ముందు పొందుతావు. (అంటే ఎల్లవేళల్లో అతని సహాయం నీ వెంట ఉంటుంది). [ఆనంద ఘడియల్లో నీవు ఆయన్ని జ్ఞాపకముంచుకో, ఆపద సమయాల్లో ఆయన నిన్ను జ్ఞాపకముంచుకుంటాడు] ఏదైనా అడగవలసినప్పుడు అల్లాహ్ తో మాత్రమే అడుగు. సహాయం కోర వలసినప్పుడు అల్లాహ్‌తో మాత్రమే సహాయం కోరు. తెలుసుకో! ప్రపంచవాసులంతా కలసి నీకేదైనా లాభం చేగూర్చుదలచితే అల్లాః వ్రాసి ఉంచినది తప్ప ఏ లాభం చేగూర్చలేరు. వారంతా కలసి నీకేదైనా నష్టం కలిగించాలన్నా అల్లాహ్ వ్రాసి ఉంచినది తప్ప ఏ నష్టమూ కలిగించలేరు. (విధి వ్రాత వ్రాసే) కలములు లేపబడ్డాయి. (ఇక ఏమీ వ్రాయవు). ఆ పత్రాలు ఎండిపోయినవి (అంటే అందులో ఏ మార్పు కూడా ఇక జరుగదు. [సహనం వెంటే సహాయం ఉంటుంది. కలిమితో పాటే లేమి ఉంటుంది]".** (తిర్మిజి, సిఫతుల్ ఖియామ, 2516. ముస్నద్ అహ్మద్ 1/308).

ప్రవక్త ﷺ ఈ విధంగా పిల్లల విశ్వాసం పట్ల శ్రద్ధ చూపేవారు. ఈ రోజుల్లో మనలోని అనేక మంది విశ్వాసం మరీ అందులో విధివ్రాతపై విశ్వాసం పట్ల మరియు సర్వ వ్యవహారాలు అల్లాహ్ చేతులో ఉన్నాయనే దాని పట్ల చాలా అశ్రద్ధగా ఉన్నారు. వారు దీని ప్రకారం తమ సంతానానికి శిక్షణ ఇవ్వడం లేదు.

## 2. నమాజు పట్ల శ్రద్ధ

ప్రవక్త ఇచ్చిన శిక్షణలో వచ్చిన ఒక గొప్ప సూచన ఇలా ఉంది:

(مُرُوا أَوْلَادَكُمْ بِالصَّلَاةِ وَهُمْ أَبْنَاءُ سَبْعِ سِنِينَ وَاضْرِبُوهُمْ عَلَيْهَا وَهُمْ أَبْنَاءُ عَشْرٍ).

**"మీ పిల్లలు ఏడు సంవత్సరాల వయసుకు చేరుకున్నప్పుడు మీరు వారికి నమాజు గురించి ఆదేశించండి. పది సంవత్సరాలకు చేరు కున్నప్పుడు దాని గురించి వారిని దండించండి".** (అబూ దావూద్, మతా యుఅమరుల్ గులాము బిస్సలాహ్, 495).

ఈ నమాజు విషయంలో తప్ప మరే విషయంలోనైనా దండించే ఆదేశం ఏదైనా హదీసులో ఉందా? నాకు తెలిసిన ప్రకారం లేదు. ఇది నమాజు ప్రాముఖ్యత మరియు దాని పట్ల గల తాకీదు వల్లనే. ఈ దండించడం కూడా పిల్లవాడు బుద్ధిగలవాడై (అంటే ఏడేళ్ళవాడై) అతనికి నమాజు ఆదేశమిచ్చిన తర్వాత 1080 రోజులకు వచ్చింది. ఈ వ్యవధిలో సుమారు 5400 సార్లు నమాజు ఆదేశం మరీమరీ ఇవ్వడమే కాకుండా పిల్లవాడు తన తల్లిదండ్రులను అనేక సార్లు నమాజు చేస్తూ ఉన్నది చూస్తూ ఉంటాడు.

సంతానం చెడిపోవడం గాని, వారు అవిధేయులవడం గాని, చదువే భాగ్యం కలగకపోవడం గాని, వీటన్నిటికి నమాజు చేయడం, చేయకపోవడం మరియు దానిని కాపాడడంతో నేరుగా సంబంధం కలిగి ఉన్నది. సంతాన సద్వర్తన మరియు వారి ఉన్నత విద్యలో నమాజు ప్రభావంపై గనక శిక్షణపరమైన సైంటిఫిక్ పరిశోధన జరిగితే నమ్మశక్యం కలిగే ఫలితం వెలువడుతుంది. సంపూర్ణ సాఫల్యానికి నమాజు సంబంధం లోతుగా ఉందని తెలుస్తుంది.

## 3. ముందు జాగ్రత్త వైద్యము కంటే మేలు

పిల్లల మరియు టీనేజరుల పట్ల ప్రవక్త గారి శిక్షణ విధానంలో వైద్యము కంటే ముందు జాగ్రత్తే ప్రధానంగా ఉండేది. అల్లాహ్ దయతో ఇలాంటి శిక్షణ సంతానం అపాయాల్లో పడకుండా ఉండటానికి పటిష్ఠమైన అడ్డుగా నిలుస్తుంది.

ఈ నాటి శిక్షణలో మన స్పష్టమైన తప్పు ఏమిటంటే మనం ముందు జాగ్రత్తను విడనాడి అశ్రద్ధగా ఉంటాము, మరెప్పుడైతే మన పిల్లలు ఏదైనా అపాయానికి గురవుతారో అప్పుడు దాని చికిత్స కొరకు ప్రయత్నం చేస్తాము.

ఈ సందర్భంగా మనం, పదేళ్ళ పిల్లల గురించి **"వారి పడకలను వేరుగా చేయండి"** అని ప్రవక్త ﷺ ఇచ్చిన ఆదేశాన్ని పసిగట్టగలం. అలాగే ఓసారి ఫజ్ల్ బిన్ అబ్బాస్ అను ఓ నవయువకుడిని ప్రవక్త తమ వెనక వాహనముపై ఎక్కించుకున్నారు. అక్కడ ఖస్అమియా వంశానికి చెందిన ఓ స్త్రీ వచ్చి ఏదో ప్రశ్న ప్రవక్తతో అడుగుతుంది. అప్పుడు ఆ నవయువకుడు తదేకంగా

ఆమె వైపే చూస్తున్నాడు. ఇది గమనించిన ప్రవక్త ﷺ వెంటనే అతని ముఖాన్ని మరో వైపు మరలించారు.

ముందుజాగ్రతను విడనాడుటలో; ఏ కట్టుబాట్లు లేకుండా కొడుకులు, కుమార్తెలు టీవీ ఛానళ్ళు చూడడం. వాటిలో కొన్ని ప్రోగ్రాములు తుచ్ఛమైనవి అయితే మరికొన్ని ఆలోచన, నడతలో ఘోర ప్రమాదాల్ని తెచ్చి పెడతాయి. ఏ ఆటంకము లేకుండా వారు ఇష్టమున్నవారితో ఇంటర్నెట్టుల ద్వారా సంబంధాలు ఏర్పరుచుకొనుట. ఏలాంటి పర్యవేక్షణ, అప్రమత్తత లేకుండా సెల్‌ఫోన్ల ఉపయోగం. ఇలాంటి పనులు విచ్చలవిడిగా జరుగుతున్నప్పుడు ప్రవక్త గారి ముందుజాగ్రత్త పద్ధతిని ఎక్కడ అనుసరిస్తున్నట్లు మనం?

ఈ పరికరాల ఉపయోగంలో వారి వయస్సు, వారి మానసిక ఎదుగుదలను గమనిస్తూ ఉండటం చాలా అవసరం. ఉదాహరణకు: ఇంటర్నెట్, కొడుకు లేదా కూతుళ్ళ బెడ్ రూంలోనే ఎందుకు? ఎలాంటి పర్యవేక్షణ లేకుండా అన్ని వేళల్లో ఎందుకు దానిని వారు ఉపయోగించడం? అందరి దృష్టిలో ఉండే విధంగా అది హాలులో ఎందుకు ఉంచరాదు? దానిని అందరూ ఎందుకు ఉపయోగించలేరు? తండ్రి మరియు తల్లికి కొడుకు మరియు కూతుళ్ళు వాడే వాటి కోడ్ లు ఎందుకు తెలియకూడదు? అయితే తల్లిదండ్రులు ఉత్తమ పద్ధతిలో వారికి బోధించాక, (ఇంటర్నెట్ లాభనష్టాలు వారికి తెలిపాక) పర్యవేక్షణ జరపాలి.

## 4. ఆవేదన వెలిబుచ్చే అవకాశమిచ్చుట

ఓ రోజు ఏ కొడుకైనా తన తండ్రి వద్దకు వచ్చి "మత్తు సేవించు-

టకు, డ్రగ్స్ ఉపయోగించుటకు లేదా వ్యభిచారం చేయుటకు -అల్లాః మనందరిని వీటి నుండి కాపాడుగాక!- నాకు అనుమతివ్వండి అని తండ్రిని అడుగుతే, సమాధానం ఏముంటుందని భావిస్తారు? సామాన్యంగా ఇలాంటి దురాలోచనగల కొడుకులు స్పష్టంగా ఎన్నడూ తమ తండ్రులతో సలహా తీసుకోరు, తమ స్నేహితుల వైపే మరలుతారు వారు వారి అల్ప అనుభవం, తక్కువ జ్ఞానం వల్ల చెడుకే సహాయపడతారు. కాని ఇలాంటి ప్రశ్న ఎదురైన చోట ప్రవక్త ﷺ వేరే పద్ధతి అనుసరించారు. అబూ ఉమామ ﵁ ఉల్లేఖనాన్ని ఇమాం అహ్మద్ ﵀ తెలిపారు: ఒక యువకుడు ప్రవక్త ﷺ వద్దకు వచ్చి ప్రవక్తా! నాకు వ్యభిచరించే అనుమతివ్వండి అని అడిగాడు. దానికి అక్కడున్న ప్రజలు అతడ్ని గద్దించి చీవాట్లు పెట్టారు. కాని ప్రవక్త అన్నారు: అతడ్ని నా దగ్గరికి తీసుకురండి. అతడు దగ్గరికి వచ్చాక, కూర్చోమన్నారు. అతడు కూర్చున్నాడు. అప్పుడు ప్రవక్త ﷺ అడిగారు: "**నీవడిగిన విషయం నీ తల్లితో జరిగితే నీవు ఇష్టపడతావా?**" లేదు, అల్లాహ్ సాక్షిగా! నేను మీ కొరకు అర్పితులయ్యే భాగ్యం అల్లాహ్ నాకు ప్రసాదించు గాక! అని అతడన్నాడు. అప్పుడు ప్రవక్త ﷺ "**ప్రజలు కూడా తమ తల్లులతో ఈ వ్యవహారం ఇష్టపడరు**" అని చెప్పి "**నీ చెల్లి, నీ కూతురు, నీ మేనత్త, నీ పినతల్లులతో ఈ వ్యవహారం ఇష్టపడతావా**" అని అడిగారు. ఆ యువకుడు అదే సమాధానం పలికాడు. అప్పుడు ప్రవక్త ﷺ తమ (శుభ) హస్తం అతని మీద పెట్టి ఇలా దుఆ ఇచ్చారు:

اَللّٰهُمَّ اغْفِرْ ذَنْبَهُ وَطَهِّرْ قَلْبَهُ وَحَصِّنْ فَرْجَهُ

**"అల్లాహ్! ఇతని పాపాల్ని మన్నించు. ఇతని హృదయాన్ని శుద్ధ**

**పరచు. ఇతని మర్మాన్ని (మానాన్ని) కాపాడు".**

ఇక్కడ గమనించండి, ప్రవక్త యువకుని ఆలోచన విధానాన్ని ఎలా మల్లించారో, అతను ఆలోచించలేని కోణాలను ఎలా స్పష్ట పరిచారో. మాట్లాడి, తన ఆవేదన వెళిబుచ్చే స్వేఛ్ఛ ప్రవక్త ఇస్తారన్న నమ్మకం అతనికి ఉన్నందుకే సృష్టిలో అతి పరిశుద్ధులైన వారితోనే ఈ ప్రశ్న అడుగుటకు ధైర్యం చేశాడు.

దీనికి భిన్నంగా ఒక తండ్రి నవయువకుడైన తన 16 సం. కొడుకును ఇంటి నుండి తరిమి వేశాడు. దీనికి కారణం: ఇంటికి ఆలస్యంగా ఎందుకు వచ్చావని ఒకసారి తన తండ్రి అడిగిన ప్రశ్నకు 'నేను స్వతంత్ర్యుడిని' అన్న ఒక్క పదం పలికే ధైర్యం అతడు చేశాడు. తండ్రి ఇంటి నుండి గెంటివేసినందుకు తన బంధువుల వద్దకు వెళ్ళి కొద్ది రోజులు గడిపాడు. ఆ తర్వాత తండ్రి కొడుకుల మధ్య సంధి కుదిరింది. అయితే తండ్రి కొడుకుల మధ్య స్పష్టమైన సంభాషణపై నిలబడే ప్రేమపూర్వకమైన సంబంధం చెడిపోయిన తర్వాత. ఓ రకంగా కొడుకు తప్పు చేశాడు. కాని తండ్రి తప్పు దానికంటే పెద్దది.

ఈ రోజుల్లో సంతానంతో సంభాషించే, మాట్లాడే మరియు వారి ఆవేదనలు, అవసరాలను (ప్రేమపూర్వకంగా) వినే అవసరం చాలా ఉంది. కాని అది ప్రవక్త ముహమ్మద్ ﷺ పద్ధతి ప్రకారం, దాని ఓ కోణాన్ని పైన తెలుపడం జరిగింది. ఫిర్ఔన్ పద్ధతి ప్రకారం కాదు. వాడన్నాడు: **﴾నాకు సముచితంగా తోచిన సలహానే మీకు ఇస్తున్నాను. సక్రమమైన మార్గం వైపునకే నేను మిమ్మల్ని నడుపుతున్నాను﴿**. (మోమిన్ 40: 29). ఈ పద్ధతి ద్వారా పిల్లలపై ఒత్తిడి వేస్తే వారు దాన్ని ఒప్పుకోరు.

# 5. సమంజసమైన మందలింపు

మందలింపు విషయంలో ప్రజలు హెచ్చుతగ్గులకు గురయ్యే వారితో పాటు మధ్యరకమైన వారు కొందరున్నారు. కొందరు అతిగా ప్రేమించి వారిని ఏ మాత్రం మందలించరు. ఇది ఓ రకమైన నిర్లక్ష్యం. ఇది సవ్యమైన విధానం కాదు. ఇంకొందరు ప్రతీ చిన్న పెద్ద దానిపై గట్టిగా మందలిస్తారు. ఇది కూడా మెచ్చదగినది విధానం కాదు. మధ్యరకమైన విధానమే ప్రవక్త విధానం.

నవయువకుల తప్పిదాలపై ప్రవక్తగారు మందిలించేవారు, అయితే ఆ మందలింపు హెచ్చుతగ్గులకు అతీతంగా మధ్యరకంగా ఉండేది. అది ఎల్లప్పుడూ ఒకే రకంగా ఉండేది కాదు. తప్పు, దాని అపాయ పరిమాణాన్ని బట్టి మారేది. తప్పు చేసినవాడు తెలిసి కావాలని చేశాడా? లేదా చేసి పశ్చాత్తాపం పడ్డాడా? తెలియక చేశాడా? తెలిసి చేశాడా? ఇలాంటి ఇంకెన్నో రకాలుగా ప్రవక్త ﷺ నవయువకుల శిక్షణలో శ్రద్ధ వహించే వారు. ఇలాంటి ఓ మందలింపు ముఆజ్ బిన్ జబల్ رضي الله عنهతో జరిగింది. అతను ఓ యువకుడు. ఒక మస్జిదులో సామూహిక నమాజు చేయించే ఇమాం కూడాను. ఒకసారి చాలా దీర్ఘంగా నమాజు చేయించారు. అప్పుడు ప్రవక్త ﷺ ఇలా అన్నారు: **"జనాన్ని చిక్కుల్లో పడవేసి ధర్మం పట్ల వారికి వెగటు కలిగించ దలిచావా?"** (బుఖారి 705, ముస్లిం 6106). అతను చేసిన తప్పుపై ఊర్కోలేదు. అలా అని అతని తప్పుకు మించి మందలించలేదు.

ఒక్కోసారి ఆయన ﷺ మౌనం వహించి, ముఖవర్చస్సుపై కోపం వ్యక్తం చేసి సరిపుచ్చుకునేవారు. ఇలాంటి ఓ ఘటన మాతృమూర్తి

ఆయిషా ؓ ఉల్లేఖించారు: ఆమె చిత్రాలున్న ఓ దిండు ఖరీదు చేశారు. ప్రవక్త దాన్ని చూసి గడపపైనే ఆగిపోయారు. లోనికి ప్రవేశించలేదు. నేను ఆయన ముఖంలో అయిష్ట ఛాయల్ని గమనించి, "ప్రవక్తా! అల్లాహ్, ఆయన ప్రవక్త ﷺ వైపునకు మరలుతున్నాను. నాతో జరిగిన తప్పేమిటి? అని అడిగాను. దానికి ప్రవక్త "**ఈ దిండు సంగతేమిటి?**" అని మందలించారు..... (బుఖారి 2105, ముస్లిం 2107).

దీనికి భిన్నంగా ఒక్కసారి ప్రవక్త ﷺ ఉసామా బిన్ జైద్‌ను చాలా గట్టిగా మందలించారు. దానికి కారణం ఏమిటంటే; మఖ్జూమియా వంశానికి చెందిన ఒక స్త్రీ దొంగతనం చేసింది, దానికి శిక్షగా ఆమె చేతులు నరికేయబడకుండా కొందరు ఉసామాను సిఫారసు చేయుటకై ప్రవక్త వద్దకు పంపారు. అతను వెళ్ళి అల్లాహ్ నిర్ణయించిన హద్దుల విషయంలో సిఫారసు చేశాడు అప్పుడు ప్రవక్త ﷺ "**అల్లాహ్ హద్దుల్లో ఒకదాని గురించా నీవు సిఫారసు చేసేది**" **(ఇలా కాజాలదు)** అని గట్టిగా మందలించారు.

## 6. ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం నేర్పుట

పిల్లల మరియు టీనేజరుల ఆత్మస్థైర్యం బలహీనపడినదని మనం మొరపెట్టుకున్నప్పుడు లేదా పాశ్చాత్యుల పిల్లలు ఆత్మ స్థైర్యం మరియు తమ భావాలను వ్యక్తపరిచే శక్తి కలిగి ఉండడం మరియు మనలోని ఎక్కువ పిల్లల్లో ఈ అతిముఖ్య గుణం క్షీణించి పోవడంలో అంచన వేసినప్పుడు ప్రవక్తగారి శిక్షణశాలకు మరలుట మనపై విధిగా ఉంది, అక్కడ ఈ రోగానికి వైద్యం క్రియాత్మకంగా జరుగుతుంది.

మన పిల్లల్లో ఆత్మస్థైర్యం జనించాలంటే వారు స్వయంగా వారిని గౌరవించుకోవాలి మరియు వారు ముఖ్యులు అన్న బావం వారిలో కలగాలి. కాని వారు దాన్ని ఎలా గ్రహించగలరు? ఎందుకంటే మనం వారికి ఓ ప్రాముఖ్యత, గౌరవం ఇస్తున్నామని అనేక సందర్భాల్లో వ్యక్త పరచము.

వారు తమ స్వంత భావాలను వ్యక్తం చేసే అనుమతి మనం ఇస్తామా? ఎన్నుకునే స్వేచ్ఛ వారికి ప్రసాదిస్తామా? వారికి ప్రత్యే-కించిన విషయాల్లో వారి అనుమతి కోరుతామా? లేదా గద్దించి, చిన్నచూపు చూచి, వారి ఇష్టం, కోరికలను అణచి, వారి -ప్రత్యేక విషయాల్లో- వారి అనుమతిని పట్టించుకోకుండా ప్రవర్తిస్తామా? మనలోని అనేకుల వద్ద ఇదే ప్రవర్తన చెలామణి ఉంది. కొందరు పరి-శోధకులు దీనికి "నోరుమూయించే ప్రవర్తన" అని పేరు పెట్టారు.

ఒకసారి ప్రవక్త ﷺ వద్దకు ఓ పాలపాత్ర వచ్చింది ఆయన పాలు త్రాగారు, అప్పుడు ఆయన కుడి ప్రక్కన పిల్లవాడున్నాడు, ఎడమ ప్రక్కన పెద్దవారున్నారు, ప్రవక్త ﷺ అబ్బాయిని ఉద్దేశించి **"ఈ పాత్ర నా ఎడమ ప్రక్క ఉన్నవారికి ఇవ్వడానికి నీవు అనుమతి ఇస్తావా"** అని అడిగారు. అందుకు అబ్బాయి 'లేదు, అల్లాహ్ సాక్షిగా! మీ నుండి పొందే నావంతు భాగంలో ఇతరులకు ప్రాధాన్యత'నివ్వను అని చెప్పాడు. అప్పుడు ప్రవక్త ﷺ ఆ పాత్ర అతని చేతిలో పెట్టేశారు. (బుఖారి, ముస్లిం).

ఈ సంఘటనలో; పిల్లల్లో స్వయ గౌరవాన్ని పెంచుటకు, వారు ముఖ్యులు అన్న భావన కలిగించుటకు శిక్షణ సంబంధమైన నాలుగు సూచనలున్నాయి.

1. పిల్లవాడు ప్రవక్తకు అతి సమీపములో కూర్చుండే స్థానం ఎలా పొందాడు? అది కూడా గొప్ప శ్రేష్ఠులైనవారి కుడి ప్రక్కన. మరి అందులో పెద్దలూ ఉన్నారు.

2. స్వయం త్రాగిన తర్వాత అతనికి వచ్చిన హక్కు నుండి అతను తొలిగి పోవుటకు ప్రవక్త ﷺ చిన్న పిలవాడితో అనుమతి కోరుతున్నారంటే అతనిలో ఎంత ఆత్మ స్థైర్యం పెరగవచ్చు. అయినా ఇది ఏమంతా గాంభీర్యమైన, ముఖ్య సమస్య అని? (కాని ప్రవక్త ఎంత శ్రద్ధ చూపారో చూడండి).

3. ప్రవక్త అడిగిన దానిని తిరస్కరించి, దానికి అనుకూలమైన సాకు/కారణం చెప్పగలిగాడంటే, ప్రవక్తగారి శిక్షణశాలలో పిల్లలకు ఎంతటి ఆత్మస్థైర్యం లభించిందో గమనించండి.

4. శిక్షణ విషయంలో క్రియ, మాట కంటే సంపూర్ణంగా ఉంటుంది. అందుకే ఉల్లేఖకుడు చెప్పాడు: ప్రవక్త ﷺ ఆ పాత్ర అతని చేతిలో పెట్టేశారు. అంటే ఆ పాలపాత్ర అతనికి ఇస్తూ అతడు చెప్పిన నిదర్శనాన్ని మెచ్చుకుంటూ అతనికి గౌరవం ప్రసాదిస్తున్నట్లు అతను గ్రహించే విధంగా ప్రవక్త అతని చేతిలో ఆ పాత్ర పెట్టారు.

ప్రవక్త ﷺ శిక్షణశాలలో నవయువకులకు వారి ప్రాముఖ్యత మరియు వారి గౌరవం వారికి తెలియజేయడం వరకే సరిపుచ్చుకోకుండా, ప్రయోగాత్మకంగా వారి శక్తికి తగిన కొన్ని బాధ్యతలు వారికి అప్పజెప్పి వారి ఆత్మస్థైర్యాన్ని పెంచేవారు.

ఇదిగో, ఇతను ముఆజ్ బిన్ జబల్ రజియల్లాహు అన్హు; ఈ యువకుడు ప్రజలకు నమాజు చేయించేవాడు. ఎందుకనగా ఈ పని ఇతని శక్తికి తగినదైయుండెను.

ఇతను ఉసామా బిన్ జైద్ ﷺ; ఒక సైన్యానికే అధిపతిగా నిర్ణయించబడ్డాడు. అందులో పెద్ద పెద్ద సహాబాలు (ప్రవక్త సహచరులు)న్నారు. అప్పటికి అతని వయసు 17 సంవత్సరాలు దాటలేదు. ఎందుకు? అతని ఆత్మస్థైర్యం పెరగాలని, తద్వారా సమాజము అతనితో ప్రయోజనం పొందాలని. వీరిద్దరికంటే ముందు అలీ బిన్ అబీ తాలిబ్ ﷺ ప్రవక్త వలస వెళ్ళే రాత్రి ఆయన పడకపై పడుకుంటాడు. అది ఓ పెద్ద బాధ్యత, అందులో ధైర్యత్యాగాల అవసరముంటుంది.

కాని ఈ రోజుల్లో మనలోని అనేకులు తమ సంతానంపై నమ్మకం కలిగి ఉండరు. కనీసం ఏ చిన్న బాధ్యత కూడా వారికి అప్పజెప్పరు.

## 7. సద్వర్తన నేర్పుట

పిల్లలకు అనుభవాలు తక్కువ ఉంటాయి గనక ఉపదేశ అవసరం ఎక్కువ ఉంటుంది. మంచి బోధన, శిక్షణకై ఎవరు ముందడుగు వేస్తారో వారే హృదయం మరియు మదిలో స్థానం పొందుతారు. అందుకే పిల్లల శిక్షణ విషయంలో ప్రవక్త ముందుగా చర్య తీసుకొని వారికి ఉత్తమ నడవడిక, మంచి సభ్యత సంస్కారాలు నేర్పేవారు.

ఉదాహరణకు: హసన్ బిన్ అలీ ﷺ చిన్నగా ఉన్నప్పుడే, ప్రవక్త ﷺ అతనికి ఇలా బోధచేశారు: "**నిన్ను సందేహంలో పడవేసేదాన్ని వదలి సందేహం లేని దాన్ని ఎన్నుకో, సత్యంలో తృప్తి, నెమ్మది ఉంది. మరియు అబద్ధంలో అనుమానం**". (తిర్మిజి. అల్బానీ దీనిని

సహీ అని చెప్పారు). హసన్ ﷺ దానిని మంచిగా జ్ఞాపకం ఉంచుకున్నారు. ఎందుకనగా తన చిన్నతనంలోనే అది తన మదిలో నాటుకుంది.

అలాగే ఇబ్ను ఉమర్ ﷺ చిన్నతనంలోనే ఈ పలుకులు ప్రవక్త నోట విన్నారు: "**నీవు ప్రపంచంలో విదేశీయుడు లేదా ప్రయాణీకుని మాదిరిగా ఉండు (జీవించు).** (బుఖారి).

ఉమర్ బిన్ అబీ సలమ అనే బాలుడు భోజనం చేస్తున్నప్పుడు పళ్ళెంలో అతన చేయి తిరుగుతున్నది చూసి "**ఓ బాలుడా! అల్లాహ్ నామంతో (భోజనం ఆరంభించు), కుడి చేత్తో తిను మరియు పళ్ళెంలో నీ దగ్గర ఉన్నదే తిను**" అని ప్రవక్త ﷺ పలికారు. (బుఖారి, ముస్లిం).

చాలా బాధకరమైన విషయమేమంటే? కొందరు తల్లిదండ్రులు తమ సంతానానికి ఉత్తమ నడవడిక మరియు శిక్షణ అసలే బోధించరు. వారిద్దరు తమ కొడుకును అతని స్నేహితులతో కఠినంగా, కర్కశంగా ప్రవర్తిస్తూ చూస్తారు అయినా ఏమీ చెప్పరు. లేదా అతడ్ని ఒంటరిగా, దూరదూరంగా ఉండటం చూస్తారు కాని ఏమీ బోధించరు. ఇంకా ఇలాంటి ప్రవర్తనలు ఎన్నో ఉంటాయి, వాటికి సంబంధించిన సరియైన సూచనలు, చికిత్స చాలా అవసరం.

## 8. సద్వర్తనులకు బహుమానం

పిల్లలు ఉత్తమ సభ్యత, సంస్కార బోధన చేయబడి, దానికి అనుగుణంగా సద్వర్తన పాటించి, మంచి నడవడిక అవలంభించినప్పుడు మరింత ప్రోత్సహించి, ఏదైనా ప్రతిఫలం తప్పక ఇవ్వాలి.

అది కనీసం వారిని ప్రశంసించడం, వారి కొరకు మంచి దుఆ ఇవ్వడం అయినా సరే.

బుఖారి,ముస్లింలో ఉంది: ఇబ్ను అబ్బాస్ ﷺ తన చిన్నతనం-లో ఓసారి ప్రవక్త ﷺ వద్ద రాత్రి గడిపిన సంఘటన ఇలా తెలిపారు. ప్రవక్త ﷺ మరుగుదొడ్డికి వెళ్ళారు. ఆయన ﷺ వుజూ చేసుకోవటం కోసం నేను నీళ్ళు పెట్టాను.ప్రవక్త (మరుగుదొడ్డి నుండి బైటికి వచ్చి) ఈ నీళ్ళు ఎవరు పెట్టారు? అని అడిగారు. పెట్టినవారి గురించి ఆయనకు తెలిసిన వెంటనే "**అల్లాహ్! ఇతనికి ధర్మ అవగాహన మరియు ఖుర్ఆన్ వ్యాఖ్యానజ్ఞానం ప్రసాదించు**" అని దీవించారు. ఈ బాలుడు చేసిన ఓ మంచితనానికి ప్రతిఫలంగా, అతను పాటించిన సద్వర్తనకు బదులుగా ఈ గొప్ప దుఆ లభించింది.

అలాగే జఅ్ఫర్ బిన్ అబీ తాలిబ్ ﷺలో ఉన్న ఉత్తమ నడవడి-కను గురించి ప్రశంసిస్తూ ప్రవక్త ﷺ ఓసారి ఇలా అన్నారు: "**రూపంలో మరియు నైతిక స్వభావంలో నీవు నాకు పోలి ఉన్నావు**". (బుఖారి).

ప్రవక్త ﷺ, యువకుడైన ముఆజ్ బిన్ జబల్ ﷺలో, (ప్రవక్త) సంప్రదాయాల పట్ల అధిక శ్రద్ధ చూపడం, ఎక్కువగా ఆయన సమక్షంలో కూర్చుండటం లాంటి ఉత్తమ పద్ధతి చూసి అతడ్ని ప్రశంసిస్తూ ఇలా అన్నారు: "**ముఆజ్! నేను అల్లాహ్ కొరకై నిన్ను ప్రేమిస్తున్నాను**". (నిసాయి. అల్బానీ ﷺ దీనిని సహీ అని చెప్పారు). ప్రవక్తగారి ఈ ప్రోత్సాహం వల్ల ముఆజ్ ﷺ పై ఎంత గొప్ప ప్రభావం పడి ఉంటుంది?.

మనలో అనేకులు తమ కొడుకులను మంచి పనులు చేస్తూ, మరియు ఉత్తమ నడవడిక పాటిస్తూ చూసి, వారిని ప్రశంసించరు. అది ఓ సామాన్య విషయమే కదా అని భ్రమపడతారు. కాని అవే మంచితనాలు అతనిలో లేనప్పుడు చీవాట్లు పెడతారు. ఉదాహరణకు: పెద్దలను గౌరవించడం, చదువులో ముందుగా ఉండడం, నమాజులను పాబందీగా పాటించడం, సత్యం, అమానతు (అప్పగింత)లను పాటించడం లాంటివి వగైరా.

# 9. పిల్లల్ని ప్రేమిస్తున్నామని తెలియజేయుట

## 1. వారిని ప్రేమిస్తున్నట్లు వారికి తెలియజేయుట

తల్లిదండ్రుల నుండి లేదా సంరక్షకుల నుండి ప్రేమ, అప్యాయత మరియు అంగీకారం ఉన్నట్లు పిల్లలకు తెలిసియుండుట అతి ముఖ్య అవసరాల్లో లెక్కించబడుతుంది. ఈ విషయం వారికి తెలియనిచో వారిలో మానసికంగా చాలా లోటు ఏర్పడుతుంది. ప్రవక్త ﷺ పిల్లల ఈ అవసరాన్ని చాలా వరకు తీర్చేవారు. సహీ బుఖారిలో ఉంది: ప్రవక్త ﷺ హసన్ బిన్ అలీ رضي الله عنه ని తమ వడిలో తీసుకొని ఇలా అన్నారు: "**అల్లాహ్! నేను ఇతడ్ని ప్రేమిస్తున్నాను. నీవు కూడా ఇతడ్ని ప్రేమించు మరియు ఇతడ్ని ప్రేమించేవారిని కూడా నీవు ప్రేమించు**".

ఒకసారి అఖ్రల్ బిన్ హాబిస్ رضي الله عنه వచ్చాడు, అప్పుడు ప్రవక్త ﷺ హసన్ మరియు హుసైనులతో ముద్దాడుతున్నారు. ఇది చూసిన అఖ్రల్ 'మీరు మీ పిల్లలను ముద్దాడుతారా? నాకు పది మంది సంతానం, నేను ఎప్పుడు ఏ ఒక్కడిని ముద్దాడ లేదు' అని

అన్నాడు. దానికి ప్రవక్త ﷺ ఇలా సమాధానమిచ్చారు: **"నీ హృదయంలో నుండి అల్లాహ్ కరుణను తీసి వేస్తే నేనేమైనా చేయ గలనా?"**. (బుఖారి, ముస్లిం).

ప్రవక్త ఎంతటి వివేకులైన శిక్షకులో గమనించండి; అఖ్‌రఅ్ బిన్ హాబిస్ ప్రశ్నకు సమాధానం ఆశ్చర్యంతో ఇచ్చారు. అది దాని జవాబు కంటే ఉత్తమం మరియు సంపూర్ణంగా ఉంది. దాని సారాంశం ఏమిటంటే: చిన్నారుల పట్ల కారుణ్యభావం చూపని మరియు వారికి ప్రేమభావం తెలియజేయని వారిలో కారుణ్య గుణం లేనట్లు. చిన్నారులతో మసలుకొనేటప్పుడు ఈ కారుణ్యం కోల్పోయే వారిని ప్రవక్త ﷺ ఇలా హెచ్చరించారు. **"మా చిన్నారుల పట్ల కరుణభావంతో మెలగనివారు మాలోని వారు కారు"**. (అహ్మద్, అబూ దావూద్, తిర్మిజి). ప్రవక్త గారి పసిబాబు ఇబ్రాహీం ఈ లోకాన్ని వీడెటప్పుడు ఈ కారుణ్యమే ఆయన్ను కన్నీటిలో ముంచింది. అప్పుడు ఆయన ﷺ ఇలా అన్నారు: **"నిశ్చయంగా కళ్ళు అశ్రుపూరితాలవుతాయి. మనస్సు కూడా బాధపడుతుంది. అయితే మా ప్రభువుకు ప్రీతికరమైన మాటలే నా నోట వెలువడు తాయి. ఇబ్రాహీమా! నీ ఎడబాటు మమ్మల్ని శోకసముద్రంలో ముంచివేసింది"**. (బుఖారి).

**"వీరిద్దరు ఈ లోకంలో నాకు రెండు పుష్పాలు"** (బుఖారి). అని ప్రవక్త ﷺ హసన్, హుసైన్‌ల గురించి చెప్పినప్పుడు వారు విని మానసికంగా, శిక్షణపరంగా ఎంత సంతోషం కలిగి ఉండవచ్చురు?.

దీనికి భిన్నంగా కొందరు ఎంతటి ఓర్వలేని మనస్తత్వం మరియు శిక్షణపరంగా తప్పుడు మార్గానికి ఒడిగడతారు; సంతానం

పట్ల గల ప్రేమను వారికి తెలియజేయడం, వారితో ఉండే వాత్స-ల్యాన్ని వెల్లడించడం మానుకుంటారు, ఏ భ్రమతో అంటే; దీనివల్ల వారు చెడిపోతారని లేదా వారిని పురుషులుగా తీర్చిదిద్దడానికి మరియు వారి జీవిత సంసిద్ధతకు సరియైన విధానం కాదు అని.

## 2. వారితో ఆడడం, వారి హృదయాలకు చేరువవడం

ఈ విషయంలోని శ్రద్ధ వల్లనే ఒసారి ప్రవక్త ﷺ ముస్లిములకు నమాజు చేయిస్తూ సజ్దా నుండి చాలా ఆలస్యంగా లేశారు. ఎందుకో తెలుసా?

ప్రవక్త ﷺ సజ్దాలో ఉన్నప్పుడు ఒక పసిబాలుడు అంటే హసన్ బిన్ అలీ ؓ ఆయన ﷺ వీపుపై కూర్చున్నాడు. ఈ సందర్భంలో ప్రవక్త ఆ బాలుని సంతోషంలో అడ్డు కలిగించదలచలేదు. (అందుకే చాలా దీర్ఘంగా సజ్దా చేశారు). నమాజు ముగించిన తర్వాత తమ సహచరులతో ఇలా చెప్పారు: **"(నేను దీర్ఘమైన సజ్దా ఎందుకు చేశానంటే) నా కొడుకు నాపై కూర్చున్నాడు అతని కోరిక తీరక ముందే లేపడం నాకు ఇష్టం లేకపోయింది"**. (అహ్మద్, నిసాయి).

ఒక ప్రశ్న: ఇలాంటి సంఘటన ఈ రోజుల్లో మన మస్జిదుల్లోని ఏ ఒక్క ఇమాముతోనైనా జరిగితే ఎలా ఉంటుంది? పసిబాలుని పట్ల ప్రవక్త శ్రద్ధ చూపుతూ దీర్ఘంగా సజ్దా చేసినట్లు అతను గనక చేస్తే మన ముక్తదీలు ఎలా ప్రవర్తిస్తారు?.

ఇది పిల్లలతో ప్రవక్త ﷺ గారి పరిస్థితి. నమాజులో ఉండి పిల్లల పట్ల ఇంత శ్రద్ధ చూపేవారు, వేరే సందర్భాల్లో పిల్లలతో హాస్యమాడే వారు, ఆటలాడే వారంటే ఏమిటాశ్చర్యం?. **"ఒకసారి ప్రవక్త ﷺ ఒక**

**అబ్బాయితో ఆడుతూ తమ నాలుక బైటికి తీశారు. దాని ఎర్రపు భాగాన్ని ఆ అబ్బాయి చూశాడు".** (ఇబ్ను హిబ్బాన్).

ఒక్కోసారి పిల్లల్లో కొందరితో ఇలా చెప్పేవారు: **"ఎవరు నా వైపు ముందుగా పరుగెత్తుకు వస్తారో వారికి ఇదిస్తాను".** (అహ్మద్). ఇలా పిల్లలతో ఆటలాడుతూ ఉండడంలో శిక్షణపరంగా మంచి ప్రభావం ఉంటుంది. ఎవరు వారితో పరిహాసాలాడుతూ, ప్రేమ పూర్వకంగా ఉంటారో వారి పట్ల పిల్లలు ఎక్కువ దగ్గర అవుతారు. వారి మాట విన్నంత మరెవరి మాట వినరు.

## 10. సంతానం మధ్య న్యాయం

సంతానం పట్ల తల్లిదండ్రుల వ్యవహారంలో వ్యత్యాసం వల్ల వారు అతి తొందరగా ప్రభావితులవుతారు. అనేక సందర్భాల్లో సోదరుల మధ్య కపట, ద్వేషాల పరిస్థితులు అలుముకోడానికి మూల-కారణం తల్లిదండ్రులు వారి మధ్య న్యాయం చేయకపోవటమే.

తల్లిదండ్రుల ప్రేమను కోల్పోయారన్న అధిక భయం మరియు ఆ ప్రేమ సంతానంలో ఎవరో ఒకరివైపునకే మరలుట వల్ల మిగిత సంతానంలో అతని గురించి శత్రుత్వ గుణం జనిస్తుంది. ప్రవక్త యూసుఫ్ అలైహిస్సలాం సోదరులు ఇలాంటి తప్పుడు భావానికే గురై, వారి తండ్రి యూసుఫ్‌కే వారిపై అధిక్యత ఇస్తున్నాడని భ్రమ చెందారు, అందుకే ఇలా అన్నారు:

﴿ إِذْ قَالُوا لَيُوسُفُ وَأَخُوهُ أَحَبُّ إِلَى أَبِينَا مِنَّا وَنَحْنُ عُصْبَةٌ ﴾ [يوسف:٨]

**《వాస్తవానికి మనదొక పెద్ద బలగమైనప్పటికీ యూసుఫ్,**

**అతని సొంత సోదరుడూ ఇద్దరూ అంటే మన తండ్రికి, మన అందరికంటే ఎక్కువ ఇష్టం ﴾**. (యూసుఫ్ 12: 8).

ఈ దుష్భావనయే తమ సోదరుడైన యూసుఫ్ పట్ల వారి దౌర్జన్యానికి కారణమయ్యింది. అదే విషయం ఖుర్ఆనులో ఇలా ప్రస్తావించబడింది:

﴿ اقْتُلُوا يُوسُفَ أَوِ اطْرَحُوهُ أَرْضًا يَخْلُ لَكُمْ وَجْهُ أَبِيكُمْ ﴾ [يوسف:٩]

**﴿యూసుఫ్ ను చంపెయ్యండి లేదా అతణ్ణి ఎక్కడైనా పార వెయ్యండి, మీ తండ్రి ధ్యాస కేవలం మీపైనే ఉండేందుకు﴾** .

దీని వెనక వారి ఉద్దేశం ఒకటే, అదేమిటంటే! యూసుఫ్ వీడి పోయాక వారు వారి తండ్రి ప్రేమను, శ్రద్ధను పొందుతారని.

ఒక తండ్రి స్వయంగా చెప్పిన సంఘటన ఇది: అతను తన ఇద్దరి కుమారులతో ఇంటి బైటికి ఓ ఎడారి ప్రదేశంలో వెళ్ళాడు. అక్కడ వారు ఒక దీర్ఘ సీరియల్ ఫిల్మ్ వీక్షిస్తూ ఆనందోత్సవాల్లో గడిపారు. ఆ మధ్యలో అతని ఎనిమిది సంవత్సరాల చిన్న కుమా-రుడు నిద్రపోయాడు. అందుకు తండ్రి తను ధరించి ఉన్న కోటు తీసి అతని మీద కప్పాడు. ఆ సమావేశం సమాప్తమైన తర్వాత చిన్న కుమారుడిని ఎత్తుకొని బండిలో కూర్చున్నాడు. ఇంటికి తిరిగి వెళ్తూ దారిలో తండ్రి తన 12 సంవత్సరాల కొడుకుతో అతని అమూర్తాలోచన మరియు మౌనాన్ని చూసి, "ఇప్పటి వరకు చూసిన ఫిల్మ్ తో ఏ ప్రయోజనం పొందావు? అని అడిగాడు. దానికి కొడుకు "ఫిల్మ్ చూస్తూ చూస్తూ నేను కూడా పడుకుంటే, నాపై కూడా మీరు మీ కోట్ కప్పుతారా? నన్ను కూడా ఎత్తుకొని

బండిలో పడుకోబెడతారా? అని తను అడిగిన ప్రశ్నకు ఏ సంబంధం లేని ప్రశ్న కొడుకు అడిగినందుకు తండ్రి ఆశ్చర్యపడ్డాడు.

అందుకే ఒకసారి నౌమాన్ బిన్ బషీర్ ﵁ ప్రవక్త ﷺ వద్దకు వచ్చి తాను తన కొడుకుకు ఇచ్చిన ఓ బహుమానానికి ప్రవక్త ﷺ సాక్ష్యంగా ఉండాలని కోరాడు. **"నీ సంతానంలో ప్రతి ఒక్కరికీ ఇలాంటి బహుమానమే ఇచ్చావా?"** అని ప్రవక్త ﷺ అడిగి, మళ్ళీ చెప్పారు: **"మీ సంతాన విషయంలో అల్లాహ్‌కు భయపడండి, మీ సంతానం మధ్య న్యాయం పాటించండి"**. (బుఖారి). మరో ఉల్లేఖనంలో ఉంది: **"అన్యాయ విషయాల్లో నేను సాక్షుడ్ని కాను"**. (అహ్మద్).

# 11. క్రియాత్మక ఆదర్శంతో కూడిన శిక్షణ

ఏ విషయాలు ఆచరించాలని పిల్లవానితో చెప్పబడుతుందో, అవి అతనికి ఆదర్శంగా ఉన్న వారిలో ఆచరణ రూపం దాల్చి ఉన్నది అతను చూచుట చాలా ముఖ్యం. ప్రత్యేకంగా తల్లిదండ్రులు మరియు శిక్షకుల్లో.

నిశ్చయంగా ఆదర్శవంతమైన శిక్షణ ప్రవక్తగారి పిల్లల మరియు టీనేజరుల శిక్షణలో అతి ముఖ్య భాగం. ప్రవక్తగారి జీవిత కార్యాల్లో ప్రతీది మన కొరకు ఆదర్శమే. చదవండి అల్లాహ్ ఆదేశం:

﴿لَقَدْ كَانَ لَكُمْ فِي رَسُولِ اللهِ أُسْوَةٌ حَسَنَةٌ لِمَنْ كَانَ يَرْجُو اللهَ وَالْيَوْمَ الآخِرَ﴾

సూర అహ్‌జాబ్ (33: 21) లో ఉంది: [الأحزاب:٢١]

**﴾నిశ్చయంగా అల్లాహ్ ప్రవక్తలో మీకు ఒక మంచి ఆదర్శం ఉంది; మీలో అల్లాహ్‌పై, అంతిమ దినంపై నమ్మకం కలిగి ఉన్న వారికి﴿.**

ప్రవక్తగారి ఈ చరిత్ర గోప్యంగా, ఎవరికి తెలియకుండా ఏదో కొందరిప్రత్యేకులకుతెలియునట్లు లేకుండెను. బహిరంగంగా అందరికి తెలిసినట్లుండెను. పిన్నలు, పెద్దలు అందరికీ తెలిసి యుండెను.

ఇది ఎంత సంపూర్ణమైన శిక్షణ; ఇబ్ను అబ్బాస్ అనే బాలుడు తనకు ఆదర్శనకర్త అయిన ప్రవక్త ﷺ వద్ద ఒక రాత్రి గడుపుతాడు. అతడు **"సగం రాత్రి గడిచిన తర్వాత ప్రవక్త మేలుకొని వుజూ చేసి తహజ్జుద్ నమాజు చేయునది"** చూశాడు. (బుఖారి, ముస్లిం).

ఇలాంటి క్రియాత్మక సంఘటనే పిల్లలకు అల్లాహ్ పట్ల స్వచ్ఛత, ఆయన భయం, తహజ్జుద్ నమాజు ద్వారా ఆయన సన్నిధానం పొందే శిక్షణ ఇస్తుంది. వేరుగా శిక్షకుడు ప్రోత్సాహకరమైన మాటలు చెప్పే అవసరమే ఉండదు.

నేటి కాలంలో ఆదర్శనకర్తలు, ప్రసిద్ధి చెందిన వ్యక్తులు సినీ తారలు, క్రీడాకారులు అయిపోయారు. వాస్తవానికి వారు ఈ కొత్త తరానికి, వారి శిక్షణకు మరియు వారికి కావలసిన విలువలకు ఏ మాత్రం అర్హులు కారు. అంతెందుకు వారి క్రియాత్మక వ్యవహారం ఈ విలువలకు, వాటి వైపు ఆహ్వానానికి సయితం తోడ్పడదు. అందుకే ప్రవక్త ﷺ గారి ఆదర్శనాల అవసరం చాలా ఉంది. వాటిని టీనేజరుల ముందు ఆకర్శవంతమైన పరిపూర్ణ పద్ధతిలో పెట్టాలి. అది వారి పంచేద్రియాలకు అబ్బునట్లు ఉండాలి. వారు ఏ కాలంలో జీవిస్తున్నారో దానికి అనుగుణంగా ఉండాలి. వాటికి తోడుగా శిక్షకుల ఆదర్శం ఉండాలి.

# أخطاء
# في تربية الأبناء

# సంతాన శిక్షణలో
# జరిగే పొరపాట్లు

అల్‌హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్, వస్సలాతు వస్సలాము అలర్ రహ్మతిల్ ముహ్‌దాతి వన్నిఅ్‌మతిల్ ముస్‌దాతి నబియ్యినా ముహమ్మదివ్ వ అలా ఆలిహీ వసహబిహీ అజ్మఈన్. అమ్మా బఅ్‌ద్:

సంతాన శిక్షణ సులభతరమైన, లక్ష్యరహితమైన పని కాదు, ప్రతి ఒక్కరు ఏ విద్యాజ్ఞానం లేకుండా దానిని పాటించటానికి. అది నిర్దిష్ట ప్రమాణాలతో, ధార్మిక నియమాలతో కూడిన క్లిష్టమైన పని. అంతే కాదు సంతానం మేళ్ళను సాధించుటకు, వారి జ్ఞానేంద్రియాల పెరుగుదల, దినదినానికి వారి మనోస్థితిని పెంచుటకు మరియు వారి నుండి చెడు అనే అపాయాన్ని దూరం చేయుటకు వ్యక్తిగత ప్రయత్నాలు, భావనాపూర్ణమైన అంతర్దృష్టి చాలా అవసరం.

కొందరు శిక్షణ విషయంలో తాతముత్తాతల గుడ్డి మార్గాన్ని అనుసరిస్తూ వంశపరమైన వారసత్వంలో పొందిన ఒకే ఒక సాలిడ్ (నిశ్చలమైన) పద్ధతిని అవలంబిస్తున్నది చూస్తున్నాము. అందువల్ల శిక్షణ విషయంలో చాలా పొరపాట్లు జరుగుతున్నాయి. దీనికి ప్రభావితులవుతున్నది మన సంతానం. అందుకే వారిలో ఎన్నో దుష్ప్రవర్తనలు, చెడు అలవాట్లు జనిస్తున్నాయి. వాటిని కుటుంబాలు మరియు సమాజాలు భరించలేక పోతున్నాయి.

ఈ చిరుపుస్తకంలో కొన్ని ముఖ్యమైన పొరపాట్లను ప్రస్తావిస్తూ వాటి సరియైన నివారణపద్ధతి కూడా చూపే ప్రయత్నం చేస్తాను. అల్లాహ్ అందరికి సద్భాగ్యం ప్రసాదించుగాక.

# 1- శిక్షణ పట్ల నిర్బాధ్యత

కొందరు తల్లిదండ్రులు సంతానం శిక్షణలో ఏ మాత్రం శ్రద్ధ వహించరు. తమ సంతానం పట్ల ఏ చిన్న బాధ్యత వహించకుండా వదిలేస్తారు. వారు అట్లే పెరుగుతూ పోతారు. సంతానం పట్ల ఉన్న వారి బాధ్యత కూడు, గూడు, బట్ట కంటే మించినది లేదని భావిస్తారు. మరి అల్లాహ్ ఈ ఆదేశాన్ని మరచిపోతారు.

﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا قُوا أَنْفُسَكُمْ وَأَهْلِيكُمْ نَارًا﴾ [التَّحريم:٦]

**﴾విశ్వాసులారా! మీరు మిమ్మల్ని మీ భార్యపిల్లల్ని నరకాగ్ని నుండి రక్షించుకోండి﴿**. (తహ్రీమ్ 66: 6).

అలీ బిన్ తాలిబ్ ﷺ చెప్పారు: వారికి విద్య నేర్పండి మంచి శిక్షణ ఇవ్వండి.

అలాగే వారు (తండ్రులు) ప్రవక్త ﷺ యొక్క ఈ ఆదేశాన్ని మరచిపోతారు:

(كُلُّكُمْ رَاعٍ وَمَسْئُولٌ عَنْ رَعِيَّتِهِ فَالْإِمَامُ رَاعٍ وَهُوَ مَسْئُولٌ عَنْ رَعِيَّتِهِ وَالرَّجُلُ فِي أَهْلِهِ رَاعٍ وَهُوَ مَسْئُولٌ عَنْ رَعِيَّتِهِ وَالْمَرْأَةُ فِي بَيْتِ زَوْجِهَا رَاعِيَةٌ وَهِيَ مَسْئُولَةٌ عَنْ رَعِيَّتِهَا)

**"మీలో ప్రతి ఒక్కడు బాధ్యుడు, అతని బాధ్యతలో ఉన్నదాని గురించి అతడు ప్రశ్నించబడుతాడు. నాయకుడు (తన ప్రజలకు) బాధ్యుడు, అతని బాధ్యత గురించి అతడ్ని ప్రశ్నించబడుతుంది. భర్త తనింట్లో బాధ్యుడు అతని బాధ్యతలో ఉన్నదాని గురించి**

**అతడ్ని ప్రశ్నించడం జరుగుతుంది. భార్య తన భర్త ఇంట్లో భాధ్యురాలు. ఆమె బాధ్యతలో ఉన్నదాని గురించి ఆమెను ప్రశ్నించడం జరుగుతుంది.** (బుఖారి 2409, ముస్లిం 1829).

ఇబ్నుల్ ఖయ్యిమ్ ఇలా అన్నారు: ఎవరు తన సంతానానికి లాభదయకమైన విద్య నేర్పకుండా వదిలేశాడో అతడు వారి పట్ల మహా చెడు, కీడు చేసినవాడవుతాడు. సంతానంలో అలవడే చెడు అలవాట్లు ఎక్కువశాతం తండ్రుల వల్లనే అలవడతాయి. అది వారు, వారి పట్ల అవలంబించే అశ్రద్ధ మరియు ధార్మిక విధులను, సున్నతులను వారికి నేర్పకపోవడం వల్లనే. వారి చిన్నతనంలో వారిని వృధాగా వదిలేశారు. అందుకు వారు పెరిగి పెద్దగయిన తర్వాత స్వయానికే గాని లేదా తమ తండ్రులకేగాని ఏ లాభం చేకూర్చలేకపోయారు. వీరి సంగతి ఎలా ఉంటుందంటే: తనయుని అవిధేయత భరించలేక ఒక తండ్రి అతడ్ని గట్టిగా మందలించాడు. అప్పుడు అతడన్నాడు: నాన్నా! మీరు నా చిన్నతనంలో చేసిన దాని ఫలితమే ఇప్పుడు మీరు పొందుతున్నారు. నా చిన్నతనంలో మీరు నన్ను వృధా చేశారు. ఇప్పుడు మీరు ముసలివారయ్యాక నేను మిమ్మల్ని వదిలేశాను. (తొహ్ఫతుల్ మౌదూద్).

## 2- తండ్రుల ఆధిపత్యం

ఈ తప్పు మొదటి తప్పుకు వ్యతిరేకమైనది. కొందరు తండ్రులు తమ సంతానం యొక్క సర్వ చేష్టలపై తమదే ఆధికారం నడవాలని ప్రయత్నిస్తారు. ఇలా వారు (తండ్రులు) వారి (సంతానం) వ్యక్తిత్వాన్ని మట్టిలో కల్పుతారు. తమ ఆలోచనలో వచ్చిన ఆదేశాలిస్తారు.

దానికి వారు (సంతానం) గుడ్డిగా వాటిని పాటించుట తప్ప మరొక ప్రసక్తే ఉండకూడదని భావిస్తారు. నిశ్చయంగా దీని వల్ల ఎన్నో అవాంఛనీయ చేష్టలు ఉద్భవిస్తాయి:

1. బలహీన వ్యక్తిత్వానికి గురి అవడం. ఆత్మవిశ్వాసం లోపించడం.

2. విముఖత భావం, పిరికితనం మరియు అనవసరపు లజ్జా గుణం చోటు చేసుకొనుట.

3. వింతైన, కొత్త విషయాలు కనుక్కునే యోగ్యత నశించిపోవుట.

4. యుక్తవయస్సుకు చేరిన తర్వాత చెడిపోయే అవకాశం, అప్పుడు అతడు బేడిలలో బందీగా ఉండి విడుదలైనట్లు ఫీల్ అవుతాడు. అందుకు అన్ని రకాల హద్దులను అతిక్రమించే ప్రయత్నం చేస్తాడు. అవి ధర్మపరమైనవి అయినా సరే.

5- మానసిక మరియు శారీరక రోగాలకు గురిఅవుతాడు.

పిల్లలకు వారి స్వంత విషయాల్లో కొంత పాటి స్వతంత్రం ఇవ్వాలని నిశ్చయంగా ఉత్తమ శిక్షణ హామీ ఇస్తుంది. అది ఏవైనా నిర్ణయాలు తీసుకొనుటకైనా, తమ కోరికను వెలిబుచ్చుటకైనా, బాధ్యత వహించుటకైనా. ఇవన్నియూ సవ్యమైన పద్ధతితో, ఉత్తమ సభ్యత తో ఉండేటట్లు తండ్రులు తమ సంతాన మదిలో నాటాలి.

## 3- వైరుధ్య ఆదర్శం

మొదటిసారిగా పిల్లలపై తల్లిదండ్రుల ప్రభావమే పడుతుంది. అతని గుణాలు, అలవాట్లలో వీరి ఛాయనే పడుతుంది. తల్లిదండ్రులు

సద్వర్తన, ఉత్తమ నడవడిక కలవారైతే పిల్లలు కూడా సద్గుణాలు నేర్చుకుంటారు. వారు చెప్పేదొకటి చేసేది మరొకటైతే పిల్లలపై దాని చెడు ప్రభావం పడుతుంది.

వైరుధ్యంలో మరొకటి: తండ్రి సత్యత గురించి తన సంతానానికి చెప్పి స్వయంగా అబద్ధం పలుకుతే లేదా అతను అమానతు గురించి ఆదేశించి స్వయంగా దొంగతనం చేస్తే, లేదా వాగ్దానానికి కట్టుబడి ఉండాలని బోధించి, తానే వాగ్దాన భంగం చేస్తే, లేదా మంచితనం మరియు సంబంధాల్ని పెంచుకోవాలని బోధించి అతడే తన తల్లిదండ్రుల పట్ల అవిధేయుడైతే, లేదా నమాజు గురించి ఆదేశించి స్వయంగా నమాజు వదులుతూ ఉంటే, లేదా పోగత్రాగరాదని హితువు చెప్పి స్వయంగా ధూమపానం చేస్తే, ఇలాంటి వైరుధ్యం వలన శిక్షకుడు తన పిల్లల దృష్టిలో చులకన అయిపోతాడు. అతని మాటకు వారు ఏ మాత్రం విలువనివ్వరు. అల్లాహ్ అదేశం ఇలా ఉంది:

﴿ أَتَأْمُرُونَ النَّاسَ بِالبِرِّ وَتَنْسَوْنَ أَنْفُسَكُمْ وَأَنْتُمْ تَتْلُونَ الكِتَابَ أَفَلَا تَعْقِلُونَ ﴾ [البقرة:٤٤]

**﴾ఏమిటి, మీరు మంచిపనులు చేయమని ఇతరులకైతే హితబోధ చేస్తారు. కాని మిమ్మల్ని మీరు మరచి పోతారు. మీరు గ్రంథపారా-యణం కూడా చేస్తున్నారు. అయినా మీరు బుద్ధిని దొత్తిగా ప్రయోగించరేమిటి﴿**. (బఖర 2: 44).

# 4- కఠినత్వం

తండ్రులు తమ సంతానం పట్ల కరుణ, ప్రేమ మరియు మెతక వైఖరి అవలంభించాలి. చిన్నారుల పట్ల ప్రవక్త పద్ధతి ఇదే. అబూ హురైరా ﵁ ఉల్లేఖించారు: ప్రవక్త ﷺ హసన్ బిన్ అలీని ముద్దించుకున్నారు. అప్పుడు అక్కడ అఖ్రఅ్ బిన్ హారిస్ ఉన్నారు. ఈ విషయం చూసి అతడన్నాడు: నాకు పది మంది సంతానం, కాని నేను ఇంతవరకు ఏ ఒక్కరినీ ముద్దించుకోలేదు. అప్పుడు ప్రవక్త ﷺ అతని వైపు చూస్తూ ఇలా అన్నారు:

(مَنْ لَا يَرْحَمْ لَا يُرْحَمْ).

**"కరుణించనివారు కరుణింపబడరు"**. (బుఖారి 5997, ముస్లిం 2318).

ఆయిషా ﵂ ఉల్లేఖించారు: పల్లెటూరి అరబ్బులు కొందరు ప్రవక్త ﷺ వద్దకు వచ్చారు. "మీరు మీ పిల్లలను ముద్దాడుతారా?" అని అడిగారు. **"అవును"** అని ప్రవక్త సమాధానమిచ్చారు. వారన్నారు: "కాని మేము అల్లాహ్ సాక్షిగా! ముద్దాడము". అప్పుడు ప్రవక్త ﷺ అన్నారు:

(أَوَ أَمْلِكُ إِنْ كَانَ اللهُ نَزَعَ الرَّحْمَةَ مِنْ قُلُوبِكُمْ).

**"అల్లాహ్ మీ హృదయాల్లో నుండి కరుణ తీసేస్తే నేనేమి చేయ గలుగుతాను"**. (బుఖారి 5998, ముస్లిం 2317).

శిక్షించేటప్పుడు కఠినత్వం మరియు కర్కశత్వం పాటించటం అనేది తికమక వేసే ఆలోచనలు పుట్టిస్తాయి. అందువల్ల వారు తమనుతామే అదుపులో పెట్టుకోలేరు. ఇక ఇతరులను అదుపులో పెట్టే ప్రసక్తే రాదు.

వెనకటి కాలంలో ఉన్న (ఆలోచన ఏమిటంటే) కఠినత్వం, గట్టిగా కొట్టడం వల్లనే పిల్లల్లో శక్తి, బలం, పురుషత్వం లాంటివి పెరుగుతాయి, బాధ్యత వహించే శక్తి వస్తుంది, ఆత్మవిశ్వాసం కలుగుతుంది అని. అయితే ఈ ఆలోచన తప్పు అని రుజువైపోయింది. ఎందుకనగా కఠినత్వం అనేది పిల్లల్లో వ్యధాభరితమైన మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. అది వాళ్ళను తలబిరుసుతనం, శత్రుత్వం లోనికి నెట్టుతుంది. వారి మానసిక వికాసాని (Mental Maturity)కి అడ్డు పడుతుంది. ఎల్లప్పుడూ వారిలో హీనత్వం, తక్కువ స్థాయి మరియు అగౌరవ భావం కలుగజేస్తుంది.

ఏ మాత్రం శిక్షించనేవద్దు అని కూడా దీని భావం కాదు. ఎప్పుడైనా ఒక్క సారి శిక్షించాలి. అయితే ఈ శిక్ష అనేది కరుణ, కటాక్షాల హద్దులకు మించి ఉండకూడదు.

## 5- చెడును చూసి నిర్లక్ష్యం చేయడం

ఎలాగైతే కఠినత్వం మంచి విషయం కాదో, దానిని ఖండించడం జరిగిందో. అలాగే చెడును చూసి అశ్రద్ధ వహించడం కూడా మంచి విషయం కాదు. అనేక మంది తండ్రులు ఈ తప్పుకు గురి అవుతారు. వారి సాకు ఏమిటంటే వారు ఇంకా చిన్నారులే కదా, పెద్దగయిన తర్వాత ఈ చెడులను వారే వదులుకుంటారు. ఇది సరియైన మాట కాదు. ఎందుకనగా ఎవరైనా పసితనంలో ఓ అలవాటుకు బానిసయ్యాక పెరిగి పెద్దగయినాక దాన్ని వదులు కోవడం అతనికి కష్టంగా ఉంటుంది. ఇబ్నుల్ ఖయ్యిం రహిమహుల్లాహ్ ఇలా చెప్పాడు: ఎందరో తండ్రులు తమ సంతానాన్ని తమ

కార్యపుముక్కలను అట్లే వదిలేసి, వారి శిక్షణ మానుకొని, వారి వాంఛలు తీర్చుకొనుటకు దోహదపడి వారి ఇహపరాలను పాడు చేస్తున్నారు. వారిని గౌరవపరుస్తున్నాను అన్నది వారి భ్రమ, అసలు వారు వారిని అవమానపరుస్తున్నారు. కనికరం చూపుతున్నారన్నది వారి భ్రమ అసలు వారు వారిపై దౌర్జన్యం చేస్తూ వారిని దూరం చేస్తున్నారు. చివరికి తమ సంతానం నుండి ఏ లాభం కూడా పొందలేకపోతారు. అంతే కాదు ఇలా చేసి వారు ఇహపర మేళ్ళు సాధించకుండా చేస్తున్నారు. తనయుళ్ళలో ఉన్న చెడును గనక నీవు చూసినట్లైతే అది ఎక్కువశాతం తండ్రుల నుండి సోకినదే అని నీకు తెలుస్తుంది. (తుహ్ఫతుల్ మౌదూద్).

నిర్లక్ష్యాల్లో అతి గొప్పది; పిల్లలను నమాజు చేయమని, దాని పట్ల శ్రద్ధ వహించమని ప్రోత్సహించకపోవడం. ప్రవక్త ﷺ చెప్పారు:

(مُرُوا أَبْنَاءَكُمْ بِالصَّلَاةِ لِسَبْعِ سِنِينَ وَاضْرِبُوهُمْ عَلَيْهَا لِعَشْرِ سِنِينَ وَفَرِّقُوا بَيْنَهُمْ فِي الْمَضَاجِعِ)

**"మీ పిల్లలు ఏడు సంవత్సరాల వయస్సుకు చేరినప్పుడు మీరు వారికి నమాజు గురించి ఆదేశించండి. వారు పది సంవత్సరాలకు చేరినప్పుడు వారిని దండించండి. వారి పడకలను వేరు చేయండి".** (అహ్మద్, అబూ దావూద్ 495. అల్బానీ దీనిని హసన్ అని అన్నారు).

తనయులు నిద్రపోతున్నది లేదా ఆడుకుంటున్నది చూస్తూ (వారికేమీ చెప్పకుండా) తండ్రి నమాజు కొరకు వెళ్ళిపోవుట చాలా తప్పు విషయం. అల్లాహ్ యొక్క ఈ ఆదేశం చదవండి:

﴿وَأْمُرْ أَهْلَكَ بِالصَّلَاةِ وَاصْطَبِرْ عَلَيْهَا﴾ [طه:١٣٢]

**﴾నీ కుటుంబ సభ్యులను నమాజు చెయ్యండి అని ఆజ్ఞాపించు స్వయంగా నీవు కూడ దానిని పాటించు﴿.** (తాహా 20:132).

సంగీతం మరియు పాటలు వినుట నుండి వారిని నివారించాలి. దుస్తుల్లో, అలవాట్లలో అవిశ్వాసుల పోలికల నుండి వారించాలి. ధరినిపై అల్లకల్లోలాన్ని సృష్టించే, సంస్కరణను చేపట్టని పేరుగల ప్రసిద్ధుల నుండి వారిని దూరం ఉంచాలి. వీటన్నిటిలో తండ్రి తమ సంతానంతో ప్రేమపూర్వకమైన సంబంధంతో పాటు మెతకవైఖరి, దయాగుణం అవలంభించాలి. సున్నితంగా, ఒప్పించగల పద్ధతిలో మాట్లాడాలి.

## 6- యధాపూర్వ పరిస్థితిని వదలటం

శిక్షణలోని తప్పుల్లో ఒకటి యధాపూర్వ పరిస్థితిని వదలి పాతరకమైన పద్ధతినే అవలంభించుట. కాలానికి తగిన నూతన విషయాల్ని విడనాడుట. ఉదాహరణకు కొందరు శిక్షణ ఇచ్చేవారు ఈతాడుట, బాణము విడుచుట మరియు గుఱ్ఱపు స్వారి నేర్పుట పట్ల మంచి శ్రద్ధ చూపుతారు మరి ఈ కాలానికి అవసరమైన ఇతర నైపుణ్యాలనువదిలేస్తారు. ఉదాహరణకు: కంప్యూటర్ శిక్షణ, అత్య-వసరమైన ఇతరభాషలు, ప్రసంగం, రచన పద్ధతులు నేర్పాలి. తమ రక్షణకు పనికొచ్చే ఆధునిక ఆటల్లో ఏదైనా మంచి ఆటలో నైపుణ్యం ఉండేట్లు చేయాలి. శిక్షణ ఇచ్చేవారు వారి (శిక్షితుల) ఈ శక్తి సామ-ర్థ్యాలను పెంచుతూ ఉండుటకు ఎక్కువ శ్రద్ధ చూపాలి. లేనిచో వారు తమ తోటి వాళ్ళతో వెనకే ఉండిపోతారు. అందువల్ల వారిలో న్యూన-తాభావం జనిస్తుంది. జీవిత వ్యవహారాల్లో వారికంటే ముందుకు వెళ్ళిపోయిన వారి తోటివాళ్ళకు దూరదూరంగా ఉంటుంటారు.

## 7- తప్పును ఒప్పుకోకపోవడం

తన కొడుకు తప్పులేకున్నా అతడ్ని శిక్షించి అతనిపై అన్యాయం చేసిన తండ్రి మనలో లేడా?

తన కొడుకు నిర్దోషి అయినా అతనిపై నిందమోపిన తండ్రి మనలో లేడా?

అబద్ధపు చాడీలను నమ్మి తన కొడుకును కొట్టిన తండ్రి మనలో లేడా?

అవును, నేను నా కొడుకు పట్ల తప్పుగా ప్రవర్తించాను అని తర్వాత తండ్రి తెలుసుకుంటాడు. కాని తన కొడుకు ముందు తన పశ్చాత్తాప భావం వ్యక్తం చేయడు. అసలు తన తప్పునే ఒప్పుకోడు. బహుశా అతని కొడుక్కు ఏ హక్కూ, గౌరవం, మర్యాద మరియు వాటి భావాలు లేవు కావచ్చు అతని దృష్టిలో?

నిశ్చయంగా ఇది అసత్యమైన పద్ధతి. ఇది పిల్లల మనస్సులో గర్వం, అహంకారం మరియు తప్పుడు అభిప్రాయం అయినా దానిపై పక్షపాతం లాంటి దుర్గుణాలను జనిస్తుంది. తప్పులో ఉండి కూడా తలబిరుసుతనం వహించే గుణాలు అబ్బుతాయి.

ఒకవేళ తండ్రి తన కొడుకు ముందు పశ్చాత్తాప భావం వ్యక్తపరిస్తే చాలా బావుంటుంది. ఇలా శిక్షణ ఇచ్చేవ్యక్తి (తండ్రి) తన తప్పును లాంఛనీయ రూపంలో మార్చగలుగుతాడు. ఇది పిల్లవానిలో మంచి ప్రభావం చూపి అతనిలో ధర్మం మరియు సత్యం పట్ల అణకువ, తప్పు జరిగితే ఒప్పుకునే భావం, ఇతరుల పట్ల మన్నింపు వైఖరి తదితర గుణాలు పుడుతాయి.

# 9- ప్రత్యేకతలను గౌరవించకపోవడం

ప్రత్యేకతలకు సంబంధించిన గౌరవం మన పిల్లలకు నేర్పించడం ఎంతైనా అవసరం. దాని వల్ల వారు వారి వ్యక్తిగత వ్యవహారాలు మరియు ఇతరుల వ్యక్తిగత వ్యవహారాల మధ్యగల వ్యత్యాసాన్ని క్షుణ్ణంగా తెలుసుకోగలుగుతారు.

విశ్రాంతి వేళలు అనబడే సమయాల్లో మరియు ఏ గడియలోనైతే మనిషి ఇతరులతో కలవడం ఇష్టపడడో ఆ సమయాల్లో మనం మన సంతానానికి మరియు మన సేవలో ఉన్నవారికి మన గదిలోకి ప్రవేశించే ముందు అనుమతి తీసుకోవాలనే విషయం తప్పనిసరిగా నేర్పాలి అని ఖుర్ఆన్ మనకు బోధించింది.

అందుకే తల్లిదండ్రులు -ప్రత్యేకంగా తల్లి- ఇతరుల ప్రత్యేకతల గురించి వాటి హద్దుల గురించి తమ సంతానానికి తెలుపాలి. ఇతరులకు ప్రత్యేకించబడిన స్థలం లేక గదిలో వారు అనుమతి లేనిదే ప్రవేశించరాదు. మూయబడి ఉన్న ఏ వస్తువును తెరువరాదు. అది ఏ ఇంటి తలుపైనా, ఫ్రిజ్ అయినా, పుస్తకం, ఆఫీసు, పెట్టె లాంటిదేదైనా ఎప్పుడి నుండి పడి ఉన్నా సరే.

కొన్ని ఇళ్ళల్లో ప్రత్యేకతల గౌరవం అనేది నశించిపోయింది. అందువల్ల సంతానం అరాచకత్వం, క్రూరత్వ వాతవరణంలో పెరుగుతూ ఇతరుల హక్కులను నెరవేర్చకుండా దౌర్జన్యానికి పాల్పడుతున్నారు.

అందుకు తండ్రులు ముందు తమ సంతానం యొక్క ప్రత్యేకత-లను గౌరవించాలి. వారి గదిలో ప్రవేశించే ముందు తలుపు తట్టాలి.

# 8- వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవడం

తండ్రియే తనింట్లో బాధ్యుడు, వారి వ్యవహారాలు చూసేవాడు మరియు వారి గురించి అతనితోనే విచారించడం జరుగుతుంది. ఇలా అని ఇంట్లో ఉన్నవారితో సంప్రదించకుండా ప్రతి విషయంలో తానే ఒంటరిగా నిర్ణయాలు తీసుకోవడం కూడా సరి కాదు. దీని వల్ల పిల్లల మధ్య ఒకరిపై మరొకరు పెత్తనం నడిపించాలన్న బుద్ధి పుడుతుంది. పెద్దవాళ్ళు చిన్నవాళ్ళపై చేయిజేసుకుంటారు. వారిని అణచిఉంచే ప్రయత్నం చేస్తారు. ఎలాగైతే వారి తండ్రి నిర్ణయాలు తీసుకోవడంలో వారితో ప్రవర్తిస్తున్నాడో.

సెలవురోజున తన భార్యపిల్లల్ని తన కారులో పార్క్ తీసుకెళ్లే ఒక వ్యక్తి నాకు ఇచ్చట గుర్తుకొచ్చాడు. అతడు వారిని ఎటు తీసుకెళ్తున్నాడో వారికేమీ తెలియదు. వారిలో ఏ ఒక్కడైనా (నాన్నా ఎక్కడికి వెళుతున్నారు? అని) అడుగుతే, పాపం వారు పార్క్ పోవడానికి ఎంతో సంతోషంతో ఎదురు చూస్తున్న ఈ సెలవు రోజు 'వెనక్కి మళ్ళించి ఇంటికి తీసుకెళ్తాను' అన్న బెదిరింపులతో శిక్షించేవాడు.

ఆ తండ్రి తన సంతానాన్ని దగ్గరికి పిలుచుకొని ఎటు వెళ్తే బాగుంటుందని వారితో సలహా తీసుకుంటే ఉత్తమం కాదా? ఇలా చేస్తే అతడు ఏమి నష్టపోతాడు? కాని కొందరు ఇతరులను అణచి ఉంచడం, వారిని ఏ మాత్రం ఖాతరు చేయకుండా వారిపై పెత్తనం నడిపించడమే తమకు తాము మేలు అని అనుకుంటుంటారు.

వారి రహస్యాలను దాచి ఉంచాలి. ఏదైనా చిన్న తప్పు జరిగితే వెంటనే వారిని నిందించకుండా దాన్ని స్పష్టపరచకుండా ఉండాలి, మన్నించాలి. ఇలా తండ్రులు చేశారంటే ఇతరుల ప్రత్యేకతల గురించి వారికి నేర్పడంలో సఫలులైనట్లే.

## 10- దూరదూరంగా ఉంచడం

పెద్దల సమావేశంలో తమ సంతానం పాల్గొనటాన్ని కొందరు తండ్రులు ఒక న్యూనత, లోపంగా భావిస్తారు. ఎప్పుడు వారు పెద్దల సమక్షంలో రావాలనుకుంటారో వారిని నెట్టేస్తూ, చివాట్లు పెడుతూ మరియు దూరం చేస్తూ ఉంటారు.

నిస్సందేహంగా ఒక్కోసారి పిల్లవాడిని పెద్దల సమావేశంలో కూర్చోనివ్వాలి. అతడు వారితో నేర్చుకుంటాడు. వారి అనుభవాల-ను సేకరిస్తాడు. బుఖారి (5620), ముస్లిం (2030)లో వచ్చిన ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ﷺ వద్దకు ఓ త్రాగే పదార్థం వచ్చింది. ఆయన అందులో నుండి త్రాగారు. అప్పుడు ఆయన కుడి ప్రక్కన పిల్లవాడున్నాడు. ఎడమ ప్రక్కన పెద్దమనుషులు ఉన్నారు. ప్రవక్త ﷺ పిల్లవాడినుద్దేశించి: **"ఇటువైపునున్న పెద్దలకు ఇవ్వడానికి నీవు అనుమతిస్తావా"** అని అడిగారు. అందుకు ఆ పసివాడు 'అల్లాహ్ సాక్షిగా! ఓ ప్రవక్తా, మీ నుండి లభించే నా వంతులో నేను ఇతరులకు ప్రధాన్యత నివ్వను' అని చెప్పాడు. అందుకు ప్రవక్త ఆ పాత్ర అతని చేతిలో పెట్టేశారు.

ఆయన ﷺ ఎంతటి గొప్ప మార్గదర్శి, ఉత్తమ శిక్షకులు, మరి-యు మంచి విధంగా నేర్పేవారు. ప్రతి కాలం మరియు స్థలంలో

ప్రతి వయస్సువారు ఆయన నుండి నేర్చుకోగలరు. ఇస్లామీయ దైవ విధానం పిల్లలను పెద్దల సమావేశంలో, వారున్న మస్జిదుల్లో, వారితో ప్రయాణానికి, వారు పోగు అయ్యే చోట పాల్గొనడాన్ని నివారించదు. వారు పాల్గొని వారి అనుభవాలను నేర్చుకుంటారు. వారితో పనుల్లో పాల్గొంటారు. బాధ్యత గుణాల్ని అన్వయించు కుంటారు.

చిన్నారులను పెద్దలతో వేరుంచడం అనేది అవాంఛనీయ విధానం, మరియు కార్య శూన్య పద్ధతి. ఇలా వారు (చిన్నారులు) పరస్పరం ఒకరికొకరు దూరం అవుతారు. మరియు అల్లరి, చిల్లరి పనులు నేర్చుకుంటారు. షైతాన్ వారిని తన చిక్కుల్లో పడవేసు కుంటాడు. అందువల్ల వారు చెడు నేర్చుకుంటారు. దానికి బదులు పెద్దలతో ఉంటే గొప్ప విషయాలు, అనుభవాలు నేర్చు కుంటారు.

# ١٣٠ طريقة

# في تربية الأبناء

# సంతాన శిక్షణలో

# 130 మార్గాలు

అల్ హందు లిల్లాహి వహ్దహ్, వస్సలాతు వస్సలాము అలా మల్లా నబియ్య బాదహ్, అమ్మాబఅ్ద్:

నిశ్చయంగా సంతాన శిక్షణ ఒక కళ మరియు ఒక నైపుణ్యం. అతి తక్కువ మంది ఇందులో పరిపూర్ణులుగా తేలుతారు. ఈ విషయంలో ఎన్నో పుస్తకాలు వ్రాయబడ్డాయి. అందులో కొన్ని సంక్షిప్తమైతే మరికొన్ని విపులంగా ఉన్నాయి. వాటిలోని కొన్నింటి సారాంశం మీ ముందు ఉంచదలిచాను. లాభదాయకమైన అనుభ-వాలతో వాటిని క్రమబద్ధీకరించాను. తమ చిన్నారులకు ఉత్తమ శిక్షణ ఇవ్వదలచిన తండ్రులు మరియు శిక్షకులు ఇలాంటి విషయాల అవసరం లేకుండా ఉండలేరు.

# విశ్వాసం

1- నీవు నీ సంతానానికి కలిమయె తౌహీద్ (ఏకత్వ వచనం: లా ఇలాహ ఇల్లల్లాహ్) మరియు అందులో ఉన్న అంగీకారం మరియు నిరాకారం నేర్పు. "లాఇలాహ"లో నిరాకారం ఉంది. అంటే అల్లాహ్ తప్ప సమస్తములో నుండి 'ఉలూహియత్' (ఆరాధన హక్కు)ను నిరాకరించుట. "ఇల్లల్లాహ్" లో అంగీకారం ఉంది. అంటే అల్లాహ్ ఏకైకుడు మాత్రమే ఆరాధనలకు అర్హుడు అని నమ్ముట.

2- మనమెందుకు పుట్టించబడ్డామో? ఈ ఆయతు ఆధారంగా వారికి నేర్పించు.

﴿وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُونِ﴾ [الذاريات:٥٦]

**﴾నేను జిన్నాతులను మరియు మానవులను కేవలం నన్ను ఆరాధించుటకే పుట్టించాను﴿**. (జారియాత్ 51: 56).

"ఆరాధన" యొక్క భావాన్ని విపులంగా నచ్చజెప్పు.

3- అల్లాహ్ పేరు వింటేనే ఓ భయంకరమైన భావన వారి మదిలో కుదిరే విధంగా మాటిమాటికి నరకం, అల్లాహ్ కోపం, శిక్ష, విపత్తు గురించి బెదిరించకు.

4- అల్లాహ్‌నే అధికంగా ప్రేమిస్తున్నవాడిగా వారిని తయారు చేయి. ఎందుకనగా? ఆయనే మనల్ని పుట్టించాడు, మనకు ఉపాధి ఇచ్చాడు, తినిపించాడు, త్రాగించాడు, ధరింపజేశాడు, ఆయనకు భక్తులుగా మెదులుకునే విధంగా చేశాడు.

5- ఏకాంతంలో తప్పు చేయుట నుండి వారించు. ఎందుకనగా అల్లాహ్ అన్ని స్థితుల్లో వారిని గమనిస్తున్నాడు.

6- అల్లాహ్ పేరుగల జిక్ర్ (స్మరణలు) వారి ముందు అధికంగా చేయి. ఉదా: తినేత్రాగేటప్పుడు, లోనికి, బయటికి వెళ్ళేటప్పుడు బిస్మిల్లాహ్ అని. బోజనం చేసిన తర్వాత అల్ హందులిల్లాహ్ అని. ఆశ్చర్యం కలిగినప్పుడు సుబ్ హానల్లాహ్ అని. ఇంకా ఇలాంటి జిక్ర్.

7- వారిలో ప్రవక్త ﷺ ప్రేమ కుదిరించు. ఆయన ﷺ సద్గుణాలు నేర్పించి, వారి ముందు ఆయన చరిత్ర తెలిపి, ఆయన పేరు వచ్చినప్పుడల్లా ఆయనపై దరూద్ చదివి.

8- వారి మనస్సులో విధివ్రాతపై నమ్మకం పటిష్ఠంగా నాటు. అంటే అల్లాహ్ తలచినదే అవుతుంది. అల్లాహ్ తలచనిది కానేకాదు.

9- వారికి విశ్వాస ఆరు మూలసూత్రాలు నేర్పు.

10- విశ్వాసానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలు వారి ముందుంచు. ఉదా: నీ ప్రభువు ఎవరు? నీ ధర్మమేది? నీ ప్రవక్త ఎవరు? అల్లాహ్ మనల్ని ఎందుకు పుట్టించాడు? మనకు ఉపాధి, తిను త్రాగు పదార్థాలు మరియు స్వస్థత ప్రసాదించువారు ఎవరు? తౌహీద్ యొక్క రకాలు ఏమిటి? షిర్క్, కుఫ్ర్, నిఫాఖ్ అంటేమిటి? ముష్రిక్, కాఫిర్, మునాఫిఖుల పర్యవసానం ఏమిటి? తదితర...

## ఆరాధన

11- వారికి ఇస్లాం యొక్క ఐదు మూలసూత్రాలు నేర్పు.

12- వారికి నమాజు అలవాటు చేయించు. (ప్రవక్త ఆదేశం:) **"మీ సంతానం వయస్సు ఏడు సంవత్సరాలు పూర్తి అయితే వారికి నమాజు గురించి ఆదేశించండి. వారి వయస్సు పది సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత నమాజు విషయంలో వారిని దండించండి".**

13- నీవు మస్జిదుకు వెళ్తూ నీ కూమారుడ్ని వెంట తీసుకెళ్ళు. వుజూ ఎలా చెయ్యాలో అతనికి నేర్పించు.

14- అతనికి మస్జిదులో పాటించవలసిన పద్ధతులు, మస్జిద్ గౌరవం, పవిత్రత తెలియజేయి.

15- ఉపవాసం అలవాటు చేయించు. చివరికి అతను పెద్దగయిన తర్వాత అలవాటు అయి ఉండుటకు.

16- సాధ్యమైనంత వరకు ఖుర్ఆన్, హదీస్ మరియు సమయ సందర్భ స్మరణలు (అజ్కార్) కంఠస్తం చేయుటకు ప్రోత్సహించు.

17- వారు ఖుర్ఆన్ కంఠస్తం చేస్తున్నా కొద్ది వారికి ఏదైనా బహుమానం ఇస్తూ ఉండు. ఇబ్రాహీం బిన్ అద్ హమ్ చెప్పాడు: నా తండ్రి నాతో ఇలా చెప్పారు: "పుత్రుడా! నీవు ప్రవక్త హదీసులు కంఠస్తం చేయి. నీవు కంఠస్తం చేసే ప్రతి హదీసుకు బదులుగా ఒక దిర్హమ్ ఇస్తాను". ఈ విధంగా నేను హదీసులు కంఠస్తం చేశాను.

18- ఖుర్ఆన్ పేరు వింటెనే శిక్షగా భావించి, ఖుర్ఆన్ కంఠస్తాన్ని అసహ్యించుకునే విధంగా కంఠస్తం మరియు పారాయణం చేయమని అధికంగా ఒత్తిడి చేయకు.

19- నీవు నీ సంతానానికి ఒక ఆదర్శం అని తెలుసుకో. నీవు ఆరాధనల్లో అలసత్వం పాటిస్తే, లేదా ఎంతో ఇబ్బందిగా పాటిస్తే దాని ప్రభావం వారిపై పడుతుంది. వారు కూడా ఎంతో కష్టంగా దానిని పాటిస్తారు లేదా దాని నుండి పారిపోయే ప్రయత్నం చేస్తారు.

20- వారికి దానధర్మాలు చేసే అలవాటు చేయించు. అదెలా అంటే ఒక్కోసారి వారు చూస్తుండగా నీవు ఏదైనా దానం చేయి. లేదా వారికి ఏదైనా ఇచ్చి ఎవరైనా బీదవానికి లేదా పేదవానికి దానం చేయమని చెప్పు. దీనికంటే మరీ ఉత్తమమేమిటంటే వారు స్వయంగా జమ చేసుకుంటున్న డబ్బులో నుండి దానం చేయాలని ప్రోత్సహించు.

# ప్రవర్తన

21- నీ కొడుకు సత్యవంతుడు కావాలని నీవు కోరుకుంటే అతనిలో భయాన్ని జనింపజేయకు.

22-నీవు సత్యమే పలుకుతూ ఉండు అప్పుడు నీ కొడుకు నీతో సత్యం నేర్చుకుంటాడు.

23- సత్యం మరియు అమానత్ (అప్పగింత, బాధ్యత, విశ్వస-నీయత)ల ఘనతను వివరించు.

24- అతనికి తెలియకుండానే అతని అమానతును ఒక్కోసారి పరీక్షించు.

25- ఓపిక అలవాటు చేయించు. తొందరపాటు చేయకూడదని నచ్చజెప్పు. ఉపవాస అభ్యాసం ద్వారా లేదా ఓపిక మరియు నెమ్మదితో కూడిన విషయాలపై అమలు ద్వారా ఇది సంభవం కావచ్చు.

26- వారి మధ్య న్యాయం పాటించు. న్యాయగుణం వారికి నేర్పడానికి ఇదే అతిఉత్తమమైన పద్ధతి.

27- వారికి ప్రాధాన్యత గుణం అలవాటు చేయించు. అది క్రియారూపకంగానైనా లేదా ప్రాధాన్యత గుణం యొక్క ఘనతను చాటే కొన్ని సంఘటనలను ప్రస్తావించి అయినా.

28- వారికి మోసం, దొంగతనం మరియు అబద్ధాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించు.

29-వారు ఏదైనా సందర్భంలో ధైర్యం ప్రదర్శిస్తే వారిని ప్రశం-సించి ఏదైనా బహుమానం ఇవ్వు. వాస్తవమైన మరియు అవసరం ఉన్న చోటే ధైర్యం ప్రదర్శించాలని బోధించు.

30- కఠినంగా ప్రవర్తించకు. దానివల్ల వారిలో భయం, అబద్ధం మరియు పిరికితనాలు చోటు చేసుకుంటాయి.

31- వారిలో నమ్రత, మెతకవైఖరి గుణాల ప్రేమతో పాటు అహంకారాన్ని వదలుకునే ప్రేమ కుదిరించు.

32- ఘనతల్లో వ్యత్యాసం భయభీతి మరియు సత్కార్యాల ద్వారా ఉంటుంది తప్ప వంశం, డబ్బుధనం వల్ల కాదని నేర్పు.

33- అన్యాయం, అత్యాచారం యొక్క పర్యవసానం మహా చెడ్డదని, దౌర్జన్యం అనేది దౌర్జన్యపరులనే తన పొట్టలో పెట్టుకుంటుందని మరియు నమ్మకద్రోహం అనేది వినాశనానికి దారి తీస్తుందని తెలియజేయి.

34- కొన్ని విషయాల్లో ఉన్న వ్యత్యాసాన్ని విడమర్చి చెప్పు, బహుశా వారికి తెలియకుండా ఉండవచ్చు. ఉదాహరణకు: ధైర్యం, శౌర్యం మరియు వెర్రిసాహసంలోని వ్యత్యాసం. సిగ్గు మరియు జంకులోని వ్యత్యాసం(1). వినయం, అణకువ మరియు పరాభవంలోని వ్యత్యాసం. చాతుర్యం మరియు మోసంలోని వ్యత్యాసం.

35-ఇతరులకు మేలు చేసే అలవాటు వారికి చేయించు. అందుకై నీవు స్వయంగా నీ ఇంట్లో ఉత్తమముగా మెదులు, ఇతరులకు మేలు చేస్తూ ఉండు.

36-ఎప్పుడూ వాగ్దానభంగం చేయకు. ప్రత్యేకంగా నీ సంతానంతో. అందువల్ల వాగ్దానం నెరవేర్చే ఘనత వారిలో మంచిగా చోటు చేసు కుంటుంది.

(1) తప్పు చేసినందువల్ల లేదా లోపంవల్ల మనస్సుకు కలిగే జంకును హయా అని అరబీలో షేమ్ అని ఇంగ్లీషులో అంటారు. చేయవలసిన పని చేయకుండా సిగ్గు పడుటను ఖజల్ అని అరబీలో బాష్ఫుల్‌నెస్ అని ఇంగ్లీషులో అంటారు

# సభ్యత సంస్కారం

37-నీవు వారికి సలాం చేయి.

38-నీ మర్మ ప్రదేశాల మీద వారి దృష్టి పడకుండా జాగ్రత్తగా ఉండు.

39-నీ పొరుగువారితో మంచి విధంగా మెలుగు.

40- వారి పట్ల ఉత్తమంగా ప్రవర్తించాలని వారికి నేర్పు. మరియు వారిని బాధించడంలో ఉన్న నష్టం గురించి తెలియజేయి.

41-నీవు నీ తల్లదండ్రుల పట్ల సద్వర్తన పాటించు. నీ బంధు-వులతో కలుస్తూ ఉండు. ఇలాంటి సందర్భాల్లో నీ సంతానాన్ని నీ వెంట ఉంచుకో.

42- ఇతరులకు ఇబ్బంది కలిగించని మంచి అలవాట్లు గల పిల్లలను ప్రజలు మెచ్చుకుంటారని తెలియజేయి.

43- వారికి ఒక పత్రం వ్రాసి పెట్టు. అందులో కొన్ని ఉత్తమ పద్ధతులు, హితోపదేశాలుండాలి.

44- కొన్ని పద్ధతులు మంచివి కావని తెలియజేస్తూ వాటి కారణం ఏమిటో స్పష్టపరచు.

45-వారితో కూర్చొని వారి ముందు ప్రవక్త ﷺ పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతి గురించి చదువుతూ ఉండు. వారు దాని ద్వారా ఎలాంటి ప్రయోజనం పొందుతున్నారో కనుక్కో. ఒక్కోసారి వారిలో ఎవరితో-నైనా చదివించి నీవు వింటూ ఉండు.

46- వారిలో ఎవరైనా ఏదైనా తప్పు చేస్తే అతనికి ఒంటరిగా నచ్చ-

చెప్పు. నలుగురి ముందు అతన్ని దండించకు.

47- సాధ్యమైనంత వరకు శాపనార్థాలు పెట్టకు.

48- వారి గదిలో ప్రవేశించేటప్పుడు, ముందుగా వారి అనుమతి తీసుకో, వారికి అనుమతి పద్ధతి నేర్పుటకు ఇది ఉత్తమ మార్గం.

49- నీవేదైనా ఆదేశించినప్పుడు తొలిమాటలోనే వారు అర్థం చేసు-కుంటారని ఆశించకు. (ఒక్కోసారి ఏదైనా విషయం రెండు మూడు సార్లు కూడా చెప్పవలసి వస్తుంది అలాంటప్పుడు ఓపికతో చెప్పు):

﴿وَأْمُرْ أَهْلَكَ بِالصَّلَاةِ وَاصْطَبِرْ عَلَيْهَا﴾ [طه:١٣٢]

**﴿నీ కుటుంబ సభ్యులను నమాజు చెయ్యండి అని ఆజ్ఞాపించు. స్వయంగా నీవు కూడా దానిని పాటించు﴾**. (తాహా 20: 132).

50- భోజనం చేసే ముందు బిస్మిల్లాహ్ అని, చేసిన తర్వాత అల్ హందులిల్లాహ్ అని వారికి వినబడే విధంగా చదవడం మరచిపోకు.

51- వారి కొన్ని తప్పిదాలను చూసిచూడనట్లుగా ఉండు. నీ మెదడును వారి తప్పిదాలను భద్రపరిచే స్టోర్ రూంగా చేయకు.

52- నీ నుండి ఏదైనా తప్పు జరిగితే దానికి నిజమైన సాకు చెప్పుకో.

53- నీవు విలక్షణం, ప్రత్యేక విశిష్టత గలవాడివని, నీవు ఇది చేయగలుగుతావని అతడ్ని ప్రోత్సహించు.

54- వారికి ఓ ప్రత్యేకత నీవు ప్రసాదించు.

55- అతని మాటను లేదా పనిని అవహేళన చేయకు.

56-అభినందన వాక్యాలు, శుభకాంక్ష పదాలు, స్వాగతం, మర్యాద పద్ధతులు నేర్పు.

57-(పెడుమార్గం పట్టేవిధంగా) ఎక్కువగా గారాభం చేయకు.

58-ఏదైనా పని చేయించుకొనుటకు మాటిమాటికి డబ్బుల ఆశ చూపకు. అందువల్ల అతని వ్యక్తిత్వం దెబ్బతింటుంది.

59-వారిని నీ యొక్క నెంబర్ వన్ స్నేహితునిగా ఉంచు.

## శారీరక నిర్మాణం

60- వారి ఆట కొరకు సరిపడు సమయం వారికివ్వు.

61- వారి కొరకు ప్రయోజనకరమై క్రీడాసామానులు తెచ్చిపెట్టు.

62-కొన్ని ఆటలు స్వయంగా వారే ఎన్నుకునే స్వేచ్ఛ వారికివ్వు.

63-వారికి ఈతాడుట, పరుగెత్తుట లాంటి శక్తిని పెంచే కొన్ని ఆటలు నేర్పు.

64- కొన్ని ఆటల్లో కొన్ని సందర్భాల్లో నీ కొడుకు నీపై గెలుపు పొందే అవకాశమివ్వు.

65-ఆచి తూచి మంచి ఆహారం వారికివ్వు.

66-వారి తిండి విషయంలో సమయపాలన పాటించు.

67-తిండి విషయంలో వారిని మితిమీరినతనం, అత్యాశ గుణాల నుండి హెచ్చరించు.

68-తినేటప్పుడు వారి ఒక్కో తప్పును లెక్కించే ప్రయత్నం చేయకు. (మంచి విధంగా నచ్చజెప్పు).

69- వారు ఇష్టపడే రుచుల వంటకాలు చేసి, చేయించే ప్రయత్నం చేయి.

# మానసిక నిర్మాణం

70- వారు చెప్పే మాట నిశబ్దంగా విను. ఒక్కో పదం పట్ల శ్రద్ధ వహించు.

71- వారి ఇబ్బందులను వారే స్వయంగా ఎదురుకొని వాటి నుండి బైటికి రానివ్వు, పోతే వారు గ్రహించకుండా తగిన సహాయం కూడా వారికి అందించు.

72- వారిని గౌరవించు, వారు ఏదైనా మంచి కార్యం చేస్తే ధన్య-వాదం తెలుపు.

73- ఏ మాటలోనైనా ప్రమాణం చేసే స్థితికి తీసుకురాకు, నీవు ప్రమాణం చేయకుండా చెప్పినా నేను నీ మాటను నమ్ముతాను అని ధైర్యం ఇవ్వు.

74- హెచ్చరికలు, బెదిరింపుల పదాలకు దూరంగా ఉండు.

75-వారు చాలా చెడ్డవాళ్ళు, మూర్ఖులు అర్థం చేసుకోరు అన్న భ్రమలో ఉండకు.

76-వారు ఎక్కువ ప్రశ్నలు వేస్తుంటే వారిని కసురుకోకుండా, సంక్షి-ప్తంగా మరియు నమ్మే విధంగా ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చే

ప్రయత్నం చేయి.

77- ఒక్కోసారి వారిని కౌగలించుకొని వారి పట్ల ప్రేమ, అప్యాయత చూపు.

78-కొన్ని విషయాల్లో వారి సలహా అడిగి, వారి సలహా ప్రకారం అమలు చేయి.

79-ఏవైనా నిర్ణయాలు తీసుకునే విషయంలో కొంతపాటి స్వేచ్ఛ వారికిస్తున్నట్లు గ్రహింపనివ్వు.

# సామాజిక నిర్మాణం

80- వేసవిలో (విద్యార్థుల కొరకు) ఏర్పాటయ్యే ప్రత్యేక శిబిరాల్లో వారి పేరు వ్రాయించి, అందులో పాల్గొనే స్వేచ్ఛనివ్వు. (అందులో ఇస్లాం ధర్మానికి వ్యతిరేకమైన విషయాలు ఉంటే పాల్గొనివ్వకు). ఖుర్ఆన్ కంఠస్థం కొరకు ప్రత్యేకించబడిన క్లాస్ లో చేర్పించు. జి.కే. పోటీల్లో మరియు స్కౌట్ లో పాల్గొనె అవకాశం కలగజేయి.

81- అతిథుల ఆతిథ్యం స్వయంగా వారినే చేయనివ్వు, అది చాయ్, కాఫీ, ఫలహారాలు ఇవ్వడమైనా సరే.

82- నీవు నీ స్నేహితులతో ఉన్నప్పుడు నీ కొడుకు మీ వద్దకు వస్తే నీవు అతనికి స్వాగతం పలుకు.

83- మస్జిదులో అనాథల మరియు వితంతువుల సంక్షేమం లాంటి ఏవైనా సామాజిక కార్యక్రమం జరుగుతే అతడ్ని అందులో పాల్గొనే అవకాశమివ్వు.

84- కష్టపడి పని చేయడం మరియు క్రయవిక్రయాల, ధర్మ సమ్మతమైన మార్గాల ద్వారా సంపాదించే పద్ధతులు నేర్పు.

85- ఇతరుల ఇబ్బందులను గ్రహించి వాటిని (తన శక్తానుసారం) తగ్గించే ప్రయత్నం చేయడం నేర్పు.

86- అలా అని లోకమంతటి దిగులు తనే మోసుకునే వానిగా కూడా చేయకు.

87- నీ సామాజిక సేవల ఫలం అతడు చూసే అవకాశం కల్పించు.

88- కొన్ని పనులు పూర్తి చేసుకొని రా అని నీ కుమారుడ్ని పంపు. ఇంకా నీవు అతడ్ని నమ్ముతున్నావని గ్రహించనివ్వు.

89- అతడికి స్వయంగా తానే తన స్నేహితుడిని ఎన్నుకునే స్వేచ్ఛనివ్వు. నీవు ఇష్టపడేవారిలో ఏ ఒకరినైనా తన స్నేహితునిగా ఎన్నుకోనివ్వు. కాని నీవు తెలిసితెలియనట్లుగా నటించు.

# ఆరోగ్యకరమైన నిర్మాణం

90- వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించు.

91- ఏ వయసులో ఏ టీకాలు ఇప్పించాలో అందులో అశ్రద్ధ వహించకు.

92- ఏ మందు ఏ పరిమాణంలో ఇవ్వాలో అంతే ఇవ్వు. నీ ఇష్టముతో ఎక్కువగా ఇవ్వకు.

93- వారిపై ధార్మిక దుఆలు చదవడం మరువకు.

94- వారిని రాత్రి తొందరగా పడుకోబెట్టి ప్రొద్దున తొందరగా మేల్కొలుపు.

95- తానే స్వయంగా తన శరీరం, పళ్ళు మరియు బట్టలు శుభ్ర పరుచుకునే అలవాటు చేయించు.

96-ఏదైనా రోగం ముదిరే వరకు వేచి ఉండకు.

97- అంటువ్యాధుల నుండి నీ సంతానాన్ని దూరంగా ఉంచు.

98- వారిలో ఎవరికైనా ఏదైనా భయంకరమైన వ్యాధి సోకితే అది అతనికి తెలియనివ్వకు.

99- అల్లాహ్ వైపునకు మరలి ఆయన్నే వేడుకో. సర్వ రోగాల నివారణ ఆయన చేతుల్లోనే ఉంది.

# సంస్కృతి మరియు విద్యపరమైన శిక్షణ

100- వారికి కొన్ని పొడుపుకథలు తెలియజేయి.

101- తన అభిప్రాయాన్ని తెలుపుతూ ఏదైనా వ్యాసం వ్రాయ-మని కోరు.

102- అతను వ్రాసేది నీవు ఎల్లప్పుడూ చదువు.

103- వ్యాకరణ, లేదా భాషా పరమైన ప్రతి తప్పు వద్ద ఆగి మందలించకు.

104- చదువుకొనుటకు తానే స్వయంగా ఏదైనా పుస్తకం లేదా కథలు ఎన్నుకోనివ్వు.

105- చదువుతూ ఉండమని ప్రోత్సహించు.

106- ఏదైనా చదవడంలో నీవు వారితో పాల్గొను.

107- చురుకుతనాన్ని పెంచే కొన్ని ఆటలు, క్రీడా సామానులు తెచ్చిపెట్టు.

108- అతడు ఎప్పుడూ తన చదువులో విజయం సాధించాలని ప్రోత్సహిస్తూ ఉండు.

109- తన చదువులో ముందుకు వెళ్ళే దారిలో వచ్చే అంతరా-యాలను అధిగమించేవానిగా అతడ్ని తయారు చేయి.

110- పూర్వీకుల మరియు ప్రస్తుత కవుల కొన్ని మంచి కవిత్వాలు మరియు వారి వివేకవంతమైన విషయాలను జ్ఞాపకం చేసుకోమని ప్రోత్సహించు.

111- అరబీ (మరియు తన మాతృ) భాషలోని కొన్ని సామెతలు కూడా జ్ఞాపకం ఉంచుకోవాలని ప్రోత్సహించు.

112- ప్రసంగం మరియు (ఎటువంటి స్థాన, సందర్భంలోనైనా) సంభాషించే కళ (పద్ధతి) నేర్పు.

113-అతనికి సంవాదన మరియు ఒప్పించే కళ (పద్ధతులను) నేర్పు.

114- వ్యక్తిగత యోగ్యతలను, సామర్థ్యాలను పెంచే క్లాస్ లలో పాల్గొనివ్వు.

115- మాతృ భాషే కాకుండా చాలా ప్రాచుర్యమైన వేరే భాష కూడా సంపూర్ణంగా నేర్చుకొనుటకు ప్రోత్సహించు.

# సత్ఫలితం, దుష్ఫలితం

116- ఒక్కోసారి శిక్షా మరియు ప్రతిఫలాల పద్ధతి అనుసరించు.

117- ప్రతిఫలమైనా లేదా శిక్ష అయినా ఎల్లప్పుడూ ఇవ్వకు.

118- ఎల్లప్పుడూ డబ్బు రూపంలోనే కాకుండా వేర్వేరు రకాల బహుమానాలిస్తూ ఉండు. అది ఎటైనా టూర్/ ప్రయాణం గాని, లేదా కంప్యూటర్ ఆట గాని, లేదా గిఫ్టు గాని లేదా ఫ్రెండ్ తో కలసి బైటికి వెళ్ళడానికి అనుమతి గాని కావచ్చు.

119- అలాగే శిక్ష కూడా వివిధ రకాల్లో ఉండాలి. కేవలం కొట్టడం ఒకటే నీ దృష్టిలో ప్రధానంగా ఉండకూడదు. ఆగ్రహంతో కూడిన దృష్టి కావచ్చు, గద్దించటం కావచ్చు, కొంత సేపు వరకు మాట్లాడ కుండా ఉండడం కావచ్చు, రోజువారిగా ఇచ్చే ఏదైనా ప్రత్యేక వస్తువు ఇవ్వకుండా ఉండడం కావచ్చు లేదా సెలవు రోజు పార్కు లేదా మరే వినోదానికైనా వెళ్ళడం మానుకొనుట కావచ్చు.

120- సరియైన శిక్ష అంటే అదే తప్పును తిరిగి చేయకుండా ఉంచాలి. తప్పును సరిదిద్దుకునే విధంగా చేయాలి.

121- ప్రవక్త ﷺ తమ సేవకుడిని ఒక్కసారైనా కొట్టలేదన్న విషయం గుర్తుంచుకో.

122- తొలిసారే శిక్ష విధించకు.

123- శిక్షించడంలో కఠినత్వం వహించకు.

124- శిక్షించినప్పుడు ఎందుకని శిక్షించావో దాని కారణం విశదీకరించు.

125- నీవు శిక్షించి ఆనందిస్తున్నావన్న భావన రానివ్వకు. లేదా మనసులో అతని గురించి ఏదైనా కపటం ఉంచుకున్నావని కూడా అర్థం కానివ్వకు.

126- ప్రజల ముందు కొట్టకు అలాగే కోపంగా ఉన్నప్పుడు కొట్టకు.

127- అతని ముఖం మీద కొట్టకు. మరియు అవస్త, నొప్పి కాకూడదంటే అవసరం కంటే ఎక్కువ కొట్టకు.

128- కొట్టనని వాగ్దానం చేసిన తర్వాత మళ్ళీ కొట్టకు. ఇలా వారు నీ మీద నమ్మకాన్ని కోల్పోతారు.

129- నీవు శిక్షిస్తున్నది అతని మేలు కొరకే అని గ్రహింపజేయి. మరియు నీ పట్ల గల ప్రేమే ఒక్కోసారి ఈ స్థితి తెప్పిస్తుందని నచ్చజెప్పు.

130- శిక్ష అనేది నిన్ను బాధించుటకు కాదు నీవు ఉత్తమ శిక్షణ పొందుటకు మాత్రమే అని తెలియజేయి.

అల్లాహ్ మనందరికీ సన్మార్గం, సద్భాగ్యం ప్రసాదించుగాక. ప్రవక్త పై అనేకానేక కరుణ, శాంతులు కురియింప జేయుగాక

# విశయసూచిక

| పేజి | విషయం |
|---|---|
| 3 | **సంతాన శిక్షణకై ప్రవక్త పద్ధతిలోని సూచనలు** |
| 5 | 1. విశ్వాసం పట్ల శ్రద్ధ |
| 7 | 2. నమాజు పట్ల శ్రద్ధ |
| 8 | 3. ముందు జాగ్రత్త వైద్యం కంటే మేలు |
| 9 | 4. ఆవేదన వెలిబుచ్చే అవకాశమిచ్చుట |
| 12 | 5. సమంజసమైన మందలింపు |
| 13 | 6. ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం నేర్పుట |
| 16 | 7. సద్వర్తన నేర్పుట |
| 17 | 8. సద్వర్తనులకు బహుమానం |
| 19 | 9. పిల్లల్ని ప్రేమిస్తున్నామని తెలియజేయుట |
| 22 | 10. సంతానం మధ్య న్యాయం |
| 24 | 11. క్రియాత్మక ఆదర్శంతో కూడిన శిక్షణ |
| **26** | **సంతాన శిక్షణలో జరిగే పొరపాట్లు** |
| 28 | 1- శిక్షణ పట్ల నిర్లాభ్యత |
| 29 | 2- తండ్రుల ఆధిపత్యం |

30 3- వైరుద్ధ్య ఆదర్శం
32 4- కఠినత్వం
33 5- చెడును చూసి నిర్లక్ష్యం చేయడం
35 6- యధాపూర్వ పరిస్థితిని వదలటం
36 7- తప్పును ఒప్పుకోకపోవడం
37 8- వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవడం
38 9- ప్రత్యేకతలను గౌరవించకపోవడం
39 10- దూరదూరంగా ఉంచడం
**41 సంతాన శిక్షణలో 130 మార్గాలు**
42 విశ్వాసం
44 ఆరాధన
45 ప్రవర్తన
48 సభ్యత సంస్కారం
50 శారీరక నిర్మాణం
51 మానసిక నిర్మాణం
52 సామాజిక నిర్మాణం
53 ఆరోగ్యకరమైన నిర్మాణం
54 సంస్కృతి మరియు విద్యపరమైన శిక్షణ
56 సత్ఫలితం, దుష్ఫలితం